

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 1 మార్చి 2026 | వెల : 4/-

# ప్రజారోగ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

- తెలంగాణ ప్రజలకు సూపర్ న్యూస్..
- సీఎం రేవంత్ కీలక నిర్ణయం..
- ప్రతీ ఒక్క మహిళ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని..
- డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను రూపొందించనుంది
- అదేంటో తెలుసుకోవాలంటే..
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిషన్ పురోగతిని ప్రజల ముందుకు తీసుకువస్తారు
- జూన్ 7న ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు



హైదరాబాద్

తెలంగాణలో ప్రజారోగ్య వ్యవస్థను గ్రామస్థాయి నుంచి నగరాల వరకు బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల సమగ్ర ఆరోగ్య ఉద్యమాన్ని ప్రకటించింది. మహిళలు, చిన్నారులు, వృద్ధులను కేంద్రీకరించి మార్చి 2 నుంచి జూన్ 9 వరకు హెల్త్ మిషన్--100 పేరుతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనుంది. ఈ మిషన్‌లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు టీ-డయాగ్నస్టిక్స్ ద్వారా సుమారు 30 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. దాదాపు 42 లక్షల గ్రామీణ మహిళలకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, వారి ఆరోగ్య వివరాలను - మిగతా3లో

## మాకో సీటు కావాలంటూ ఢిల్లీ చుట్టూ
# ప్రదక్షిణాలు



- తెలంగాణలో రెండు స్థానాలు ఖాళీ అవుతుండటంతో అధికార కాంగ్రెస్ లో ఆశావహుల జాబితా పెద్దగానే కనిపిస్తోంది
- ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలనూ దక్కించుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తుండటంతో ఆశావహులు ఢిల్లీకి చక్కర్లు
- ప్రస్తుత సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీకి పార్టీ మరోసారి అవకాశం కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది

హైదరాబాద్

రాజ్యసభకు నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణలో రెండు స్థానాలు ఖాళీ అవుతుండటంతో అధికార కాంగ్రెస్ లో ఆశావహుల జాబితా పెద్దగానే కనిపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలనూ దక్కించుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తుండటంతో ఆశావహులు ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారు. నామినేషన్ల దాఖలుకు మార్చ్ 5 తుది గడువు కావడంతో అభ్యర్థులెవరన్న ఆసక్తి ఇప్పుడు సర్వత్రా కనిపిస్తోంది. ప్రస్తుత సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీకి పార్టీ మరోసారి అవకాశం కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది. సీనియర్ నేత అవడం, న్యాయవాదిగా సుప్రీంకోర్టులో పార్టీ తరఫున అనేక కేసుల్లో వాదించిన సేవలు ఆయనకు అదనపు అర్హతలు. కే కేశవరావు రాజీనామా తర్వాత ఏర్పడిన రెండేళ్ల స్వల్పకాలం మాత్రమే ఆయనకు అవకాశం దక్కింది. అందువల్ల - మిగతా3లో

## రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం

- వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా నాలుగు నెలలు నిలిచిన ఒప్పందం
- 15 నిమిషాల్లో ఎలా పూర్తయింది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్న
- ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది












# ‘ఇకపై హార్డ్‌వేర్ రంగంలోనూ భారత్ సత్తా’



గ్లోబల్ టెక్నాలజీ వాల్యూ చైన్‌లో భారత్ వేగంగా భాగం అవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల వాణిజ్యంలో భారత్ కీలక పాత్ర పోషించబోతుందని మోదీ తెలిపారు. గుజరాత్‌లోని సానంద్‌లో ఏర్పాటు చేసిన మైక్రాన్ టెక్నాలజీ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని మోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి ప్లాంట్?ను సందర్శించారు. ఈ నేపథ్యంలో సెమీకండక్టర్ల విప్లవంలో భారత్ పాత్ర గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

**మూడేళ్ల కిందటే కుదిరిన మీాఖ**

ఈ ప్లాంట్‌కు సంబంధించిన ఎంవోయూ మూడేళ్ల కిందటే జరిగింది. ఇందులో అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్‌కు చెందిన పనులు జరుగుతాయని మోదీ తెలిపారు. అమెరికాకు చెందిన మైక్రాన్ టెక్నాలజీ రూ. 22 వేల 516 కోట్ల భారీ పెట్టుబడితో ఈ కేంద్రాన్ని నెలకొల్పినట్టు వెల్లడించారు. ఈ ప్లాంట్‌లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం కావడం ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల వాణిజ్యంలో భారత్ పాత్రను బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. గత శతాబ్దాన్ని చమురు నియంత్రిస్తే ఈ శతాబ్దాన్ని సెమికండక్టర్లు నియంత్రిస్తాయని అభిప్రాయపడ్డారు.

‘10, 11 ఏళ్ల క్రితం భారత్‌లో ‘డేటా’, ‘చిప్స్’ గురించిన చర్చ కేవలం కొన్ని వర్గాలకే పరిమితమైంది. టెక్నాలజీ గురించి మాట్లాడుకున్నప్పుడు మన చర్చలు ఎక్కువగా ఐటీ సేవల చుట్టూనే తిరిగేవి. కానీ ఈరోజు చూడండి, సాఫ్ట్‌వేర్ రంగానికి పేరుగాంచిన భారత్ ఇప్పుడు ‘హార్డ్‌వేర్’ రంగంలో కూడా తన ఉనికిని చాటుకుంటూ శక్తిమంతంగా మారుతోంది. ఈరోజు సానంద్‌లో సరికొత్త భవిష్యత్తు ఆవిర్భవించడాన్ని మనం చూస్తున్నాం. మైక్రాన్ సంస్థకు చెందిన ఈ ఏటీఎంపీ ఫెసిలిటీలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడం అనేది గ్లోబల్ టెక్నాలజీ వాల్యూ చైన్‌లో భారతదేశ పాత్రను మరింత బలోపేతం చేయనుంది. నేడు భారత్ అత్యంత వేగంగా ‘గ్లోబల్ సెమీకండక్టర్ వాల్యూ చైన్’లో అంతర్భాగమవుతోంది’ అని మోదీ తెలిపారు.

అప్పుడు చమురు– ఇప్పుడు మైక్రోచిప్?

అలాగే ఒకప్పుడు ప్రపంచాన్ని చమురు నియంత్రించేదని, ఇప్పుడు మైక్రోచిప్?ల కాలం నడుస్తుందని మోదీ అన్నారు. ‘ఇది ఏఐ విప్లవ శతాబ్దం. ఈ విప్లవానికి సెమీకండక్టర్ అనేది ఒక వారధిలాగా పని చేస్తుంది. ప్రపంచాన్ని గత శతాబ్దంలో చమురు నియంత్రిస్తే, ఈ శతాబ్దాన్ని సెమీకండక్టర్లు నియంత్రిస్తాయి. ఇది అమెరికా– భారత్ మధ్య బలమైన సహకారం, భాగస్వామ్యాన్ని కూడా సూచిస్తుంది. ఇది అత్యంత కీలకమైంది. ముఖ్యంగా ాూ×, చిప్స్ రంగాలలో ఈ రెండు టెక్నాలజీలకు సరఫరా గొలుసులు భద్రపరచడానికి ప్రపంచం మొత్తం కృషి చేస్తోంది. అలాగే ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కూడా ఈ లక్ష్యం కోసం పనిచేస్తున్నాయి. ఏఐ సమ్మిట్ సందర్భంగా అమెరికా– భారత్ మధ్య పాక్స్ సిలికా చొరవ ఈ దిశలో మరొక అడుగు లాంటిదే. మా ఉమ్మడి ప్రయత్నాలు ప్రపంచ ముఖ్యమైన ఖనిజాల సరఫరా గొలుసును మరింత సురక్షితంగా చేస్తాయి. భారతదేశ సెమీకండక్టర్ తయారీ ప్రయాణంలో ఈ ప్రారంభోత్సవం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది’ అని మోదీ అన్నారు.

**2023లో శంకుస్థాపన!**

కాగా, 2023 సెప్టెంబర్?లో ఈ ప్లాంట్?నకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్?లో మొదటి ప్రతిపాదనగా ఈ ప్రాజెక్ట్?ను ఆమోదించారు. రూ. 22,500 కోట్లకు పైగా వ్యయంతో దీని నిర్మాణం జరిగింది. ఇది దేశంలో వ్యూహాత్మక సెమీకండక్టర్ పెట్టుబడులను ట్రాక్ చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత దాదాపు 5 లక్షల చదరపు అడుగుల క్లీన్‌రూమ్ స్పేస్ కలిగి ఉంటుంది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్లీన్‌రూమ్‌లలో ఒకటిగా ఇది మారనుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెమరీ స్టోరేజ్, హై స్పీడ్ పెర్ఫార్మెన్స్ లాంటి సేవలు అందించేందుకు అందుబాటులోకి రానుంది.

# రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం



భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రైతులను నాశనం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఏటా భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గాంధీ అన్నారు. ఈ మేరకు పంజాబ్?లో బర్నాలాలో జరిగిన మజ్దూర్ కిసాన్ మహా ర్యాలీలో పాల్గొన్న రాహుల్, పలు వ్యాఖ్యలు చేశారు.

వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని ఆరోపించారు రాహుల్ గాంధీ. “పెద్ద ప్రశ్న తలెత్తుతుంది, ప్రధానమంత్రి నాలుగు నెలలుగా చేయని పని, ఆయన 15 నిమిషాల్లో ఎందుకు చేశారు?” అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందం అకస్మాత్తుగా ఎలా కుదిరిందని పశ్నించారు. ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని మోదీ ట్రంప్‌నకు హామీ ఇచ్చారని ఆరోపించారు.

**ఆ పుస్తకం కోసం మాట్లాడాలని అనుకున్నా!**

మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే పుస్తకంపై మాట్లాడాలని అనుకున్నానని, కానీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడటానికి తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ గాంధీ తెలిపారు. సరిహద్దు సమీపంలో చైనా దళాల కదలికల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ఆ పుస్తకం వివరించిందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ, భారత్– అమెరికా ఒప్పందంపై మాట్లాడారు. ఇటీవల అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో కేంద్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీర్ఘకాలంలో భారత వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి మరొక దేశాన్ని అనుమతిస్తున్నారా అని ప్రశ్నించారు.

**ఆధారపడేలా చేయదా?**

డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను దిగుమతి చేసుకోవడం అంటే జన్యుమార్పిడి చేసిన అమెరికా మొక్కజొన్నను పాడి ఉత్పత్తిదారులకు అందించడమేనని రాహుల్? ఎక్స్?లో రాసుకొచ్చారు. ఇది దేశ పాల ఉత్పత్తులను అమెరికా వ్యవసాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా అని ప్రశ్నించారు. సోయా నూనె దిగుమతికి అనుమతిస్తే, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సోయా రైతులపై ప్రభావం ఉండదా అని నిలదీశారు.

అదనపు ఉత్పత్తులు అంటే పప్పుధాన్యాలు సహా ఇతర పంటలను దిగుమతులకు భారత మార్కెట్‌ను తెరవాలనే ఒత్తిడిని సూచిస్తోందని రాహుల్ తెలిపారు. వాణిజ్యయేతర అడ్డంకులను తొలగిస్తామంటే భవిష్యత్తులో జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చుకుంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా!**

ఆ తర్వాత అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.

ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు.

# కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను దిగజార్చుతోంది



ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ చొక్కాలు విప్పి చేపట్టిన నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం మండిపడ్డారు. కాంగ్రెస్ ఇప్పుడు ‘ముస్లిం లీగ్?–మావోయిస్ట్ కాంగ్రెస్’గా మారిందని, దేశప్రతిష్ఠను దిగజార్చేందుకు ఎక్కడ వీలైతే అక్కడ చొరబడేందుకు ప్రయత్నిస్తోందని ఆయన విమర్శిం చ –రు. రాజస్థాన్‌లోని అజ్మీర్ కాయద్ విశ్రామ్ స్థల్?లో జరిగిన ర్యాలీలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు.

“భారతదేశంపై ముస్లిం లీగ్‌కు ఉన్న విద్వేషమే దేశ విభజనకు కారణమైంది. నేడు కాంగ్రెస్ కూడా అదే రీతిలో వ్యవహరిస్తోంది. యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి ఏఐ సమ్మిట్‌లో నిరసనలు వ్యక్తం చేశారు. వాస్తవానికి వాళ్లు విదేశీ ప్రతినిధుల ముందు భారతదేశాన్ని అవమానించడానికి నాటకాలు ఆడారు. ఏఐ సమ్మిట్?ను చూసి దేశ ప్రజలు గర్వపడుతూ ఉంటే, కాంగ్రెస్ మాత్రం విదేశీ అతిథుల ముందు దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్? దేశవ్యాప్తంగా వరుసగా ఎన్నికల్లో ఓడిపోతోంది. ఆ కోపంతోనే దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకారం తీర్చుకుంటోంది. ఒకప్పుడు కాంగ్రెస్? ఐఎన్?సీ (ఇండియన్ నేషనల్? కాంగ్రెస్?)గా ప్రసిద్ధి చెందింది. కానీ నేడు ఐఎన్?సీ లేదు. అది ఎంఎంసీ (ముస్లింలీగ్?– మావోయిస్టు కాంగ్రెస్?)గా మారింది.”

మరోవైపు ‘మావోయిస్టులు కూడా భారతదేశ శ్రేయస్సును, మన రాజ్యాంగాన్ని, మన విజయవంతమైన ప్రజాస్వామ్యాన్ని చూసి అసూయ పడతారు. వారు మనపై దాడులు చేస్తారు. అదే విధంగా కాంగ్రెస్ కూడా దేశాన్ని కించపరిచేందుకు, అప్రతిష్ఠపాలు చేసేందుకు ఎక్కడికైనా చొరబడుతుంది’ అని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ చేసిన తప్పులను దేశం ఎన్నటికీ క్షమించదని, దేశాన్ని అప్రతిష్ఠపాలు చేయడం, సాయుధ దళాలను బలహీనపరచడం ప్రతిపక్ష పార్టీకి పాత అలవాటేనని ప్రధాని అన్నారు. ‘మన సాయుధ దళాలు తమ పరాక్రమంతో ప్రపంచ గుర్తింపు పొందాయి. కానీ కాంగ్రెస్ నేతలు, మన ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలనే పదేపదే వినిపించారు. దేశానికి ఏది మంచిదో, దేశానికి, పౌరులకు ఏది ప్రయోజనకరమో కాంగ్రెస్ వాటన్నింటినీ వ్యతిరేకిస్తుంది. అందుకే ఈ రోజు దేశం కాంగ్రెస్?కు తగిన బుద్ధి చెబుతోంది’ అని మోదీ పేర్కొన్నారు.


**లీకేజీలకు చెక్?**

రాజస్థాన్‌లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు పేపర్ లీకేలు యువత భవిష్యత్తును అంధకారం చేశాయని, ప్రస్తుత బీజేపీ సర్కార్ వాటికి అడ్డుకట్ట వేసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమారు 21వేల మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఆయన, “గతంలో పేపర్ లీకేజీ వార్తలు వినేవాళ్లం. ఇప్పుడు నియామక పత్రాల పంపిణీ చూస్తున్నాం” అన్నారు.

**ఆడబిడ్డల కోసం**

ఇక మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, దేశవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్? నివారణ కోసం హెచ్?పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అజ్మీర్?లో ప్రధాని మోదీ ప్రారంభించారు. 14 ఏళ్ల వయస్సున్న బాలికలకు ఈ టీకాలను ఉచితంగా అందించే కార్యక్రమం 1.15 కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని ఆయన చెప్పారు. రాజస్థాన్?లో రూ. 16,680 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేసిన ఆయన, నేడు ఆ రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధితో దూసుకుపోతోందని అన్నారు. కాగా, మార్కెట్‌లో వేల రూపాయల ఖరీదు చేసే ఈ వ్యాక్సిన్?ను, ప్రభుత్వం నేడు ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు), సబ్–డిస్ట్రిక్ట్, జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు) అలాగే ప్రభుత్వ వైద్య కళాశాల్లో ఈ టీకా ఉచితంగా అందుబాటులో ఉంటుంది. తల్లిదండ్రులు లేదా సంరక్షకుల నుంచి ‘ఇన్ఫార్మ్డ్ కన్సెంట్’ తీసుకున్న తర్వాతే ఈ వ్యాక్సినేషన్? టీకా ఇవ్వనున్నారు.

## హాస్టల్‌లో అసభ్యకర ప్రవర్తన.. విద్యార్థినిని బహిష్కరించిన యూనివర్సిటీ




**భోపాల్:** యూనివర్సిటీలో చదువుతున్న ఒక విద్యార్థిని హాస్టల్‌లో అసభ్యకరంగా, అభ్యంతరకరంగా ప్రవర్తించింది. దీంతో తోటి లేడీ స్టూడెంట్స్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ హాస్టల్ నుంచి ఆ యువతిని బహిష్కరించారు. (బఅఅజవతీంఙఎ వఊజూవశ్రీం టవమ్శ్రీవ ర్‌బఅవత్) మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. దేవి అహల్య విశ్వవిద్యాలయంలో ఒక యువతి మొదటి సంవత్సరం చదువుతున్నది. క్యాంపస్‌లోని హాస్టల్‌లో నివసిస్తున్న ఆమె అనుచితంగా ప్రవర్తిస్తున్నది. మగవారితో వీడియో కాల్స్ మాట్లాడుతూ అసభ్యకర చేష్టలు చేస్తున్నది. అలాగే మొబైల్ అప్లికేషన్ ద్వారా తెలియని పురుషులతో స్నేహం చేసి మాట్లాడాలని లేడీ స్టూడెంట్స్‌ను ప్రోత్సహిస్తున్నది. కాగా, ఆ విద్యార్థినిపై పలు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చాయి. దీంతో దర్యాప్తు కోసం అంతర్గత విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ యువతి గదిలో హాస్టల్ వార్డెన్ సోదా చేశారు. అభ్యంతరకరమైన వస్తువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆ విద్యార్థిని వల్ల హాస్టల్‌లోని ఇతర విద్యార్థినులకు తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చని దేవి అహల్య యూనివర్సిటీ యాజమాన్యం భావించింది. ఈ నేపథ్యంలో ఆ యువతిని వెంటనే హాస్టల్ నుంచి బహిష్కరించినట్లు వైస్ ఛాన్సలర్ రాకేష్ సింఘై తెలిపారు.

## పశ్చిమాసియా గగనతలం మూసివేత



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇరాన్?పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మిస్సైళ్లతో విరుచుకపడుతున్నాయి. మరోవైపు అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ రాకెట్ల వర్షం కురిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాంతంలో విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. భద్రతా కారణాల దృష్ట్యా భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్, టర్కీ సహా పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్, దోహా వంటి అంతర్జాతీయ విమాన విమానాశ్రయాల్లోనే భారీ సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకుపోయారు.


**భారతీయ విమానయాన సంస్థలపై ప్రభావం**

ఇరాన్–అమెరికా, ఇజ్రాయెల్ పరస్పర దాడుల ప్రభావం భారతీయ విమానయాన సంస్థలపై పడింది. మధ్యప్రాచ్య దేశాలకు నడిచే అన్ని సర్వీసులను శనివారం అర్ధరాత్రి వరకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. “ఇరాన్, మధ్యప్రాచ్య గగనతలంలో విధిస్తున్న ఆంక్షల నేపథ్యంలో అటువేపు వెళ్లే, వచ్చే అన్ని విమానాలను రద్దు చేస్తున్నాం” అని ఇండిగో ట్వీట్ చేసింది. దీంతో దుబాయ్, జెడ్డా, దోహా, అబుదాబి, దమ్మామ్, బహ్రెయిన్, షార్జా, కువైట్, రస్ అల్–ఖైమా నగరాలకు సర్వీసులు నిలిచిపోయాయి. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇండిగో స్పష్టం చేసింది. మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమాసియా వెళ్లే అన్ని అంతర్జాతీయ విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అనంతరం ఎయిర్ ఇండియా కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలోని అన్ని గమ్యస్థానాలకు విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సంస్థ హామీ ఇచ్చింది. ఢిల్లీ నుంచి ఇజ్రాయెల్ (టెల్ అవీవ్) వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం (ూ×139) గాలిలో ఉండగానే భద్రతా కారణాల దృష్ట్యా వెనక్కి మళ్లింది. దీన్ని ముంబైలో సురక్షితంగా పైలెట్లు ల్యాడ్ చేశారు. బోయింగ్ 777 విమానం గాలిలో సుమారు ఐదు గంటల పాటు ప్రయాణించింది. సౌదీ అరేబియా గగనతలంలో ఉన్న సమయంలో, ఇజ్రాయెల్ ఎయిర్‌స్పేస్ మూతపడటంతో పైలట్లు విమానాన్ని వెనక్కి మళ్లించారు. దీనివల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా విచారం వ్యక్తం చేసింది. గగనతలాల మూసివేత కారణంగా అనేక అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విమానాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కూడా వెల్లడించింది.

**విదేశీ సర్వీసులు**

ఖతార్ ఎయిర్‌వేస్ తమ గగనతలం మూసివేత వల్ల దోహాకు రావాల్సిన, అక్కడి నుంచి వెళ్లాల్సిన అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేసింది. దుబాయ్ కేంద్రంగా నడిచే పలు సర్వీసులు నిలిచిపోయాయని, ప్రయాణికులు తమ విమాన స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవాలని ఎమిరేట్స్ సూచించింది. లెబనాన్, సిరియా, ఇరాక్, ఇరాన్,జోర్డాన్ దేశాలకు సోమవారం వరకు విమానాలను నిలిపివేసినట్లు టర్కిష్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. లండన్ నుంచి దుబాయ్‌కి వెళ్లే విమానాలను వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్?లైన్స్ రద్దు చేసింది. ఇరాక్ మీదుగా వెళ్లే మార్గాన్ని మళ్లించడం వల్ల భారత్, మాల్దీవులు, రియాద్, దుబాయ్ వెళ్లే విమాన ప్రయాణ సమయం మరింత పెరుగుతుందని తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో దారి మళ్లించడానికి వీలుగా విమానాల్లో అదనపు ఇంధనాన్ని నింపుతున్నట్లు పేర్కొంది. డచ్ విమానయాన సంస్థ కేఎల్‌ఎం ఆదివారం నుంచి టెల్ అవీవ్‌కు విమానాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. యుద్ధ వల్ల వేలమంది ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. కొన్ని విమానయాన సంస్థలు విమాన మార్గాలను మళ్లించడం వల్ల ఇంధన ఖర్చులు పెరగడంతో పాటు, ప్రయాణ సమయం కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో రానున్న రోజుల్లో మరిన్ని విమాన సంస్థలు సర్వీసులను నిలిపివేసే అవకాశం ఉంది. దీంతో ప్రయాణికుల కష్టాలు మరింత పెరగనున్నాయి

## తుది ‘జాబితా’ విడుదల.. ఓటర్లలో టెన్షన్!



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగింపు దశకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్)లోని తుది ఓటర్ల జాబితా శనివారం అందుబాటులోకి వచ్చింది. ఈ జాబితాను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికంటే ముందే నేరుగా పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా కలకలం చెలరేగింది. తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకునేందుకు ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివస్తుండటంతో అన్ని జిల్లాల్లోనూ కోలాహలం నెలకొంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజాము నుంచే ఓటర్ల జాబితా హార్డ్ కాపీలను జిల్లా మేజిస్ట్రేట్లు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు చేరవేశారు. అక్కడి నుంచి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) విడతల వారీగా ఈ జాబితాలను సేకరించి, ఆయా కేంద్రాల్లో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా ఈ సవరణ ప్రక్రియలో దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లపై సందిగ్ధత నెలకొనడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో భాగంగా ఈ పేర్లను ‘పరిశీలన’ విభాగంలో ఉంచారు. తాజాగా విడుదలైన తుది జాబితాలో వారిలో ఎంతమంది పేర్లు మనుగడలో ఉన్నాయి? ఇంకెంతమంది పేర్లు తొలగించారనే అంశం ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా అప్‌లోడ్ అయ్యేలోపు క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచేందుకే ఆఫ్‌లైన్ పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చామని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ, ఓటర్లలో నెలకొన్న ఉత్కంఠ కారణంగా పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరుతున్నారు. తమ ఓటు హక్కు సురక్షితంగా ఉందో లేదోనన్న ఆందోళన ఓటర్లలో వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ పరిణామం బెంగాల్ రాజకీయ వర్గాల్లో సెగలు పుట్టిస్తోంది. తుది జాబితా వెలువడటంతో అటు అధికార, ఇటు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. ప్రతి నియోజకవర్గంలోనూ బూత్‌ల వారీగా డేటాను విశ్లేషించేందుకు పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయికి చేరుకున్నారు. ఓట్ల తొలగింపుపై అప్పుడే ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలయ్యాయి. స్వల్ప మార్పులు కూడా గెలుపోటములను శాసించే అవకాశం ఉండటంతో, తమ పార్టీ మద్దతుదారులైన ఓట్లర్ల పేర్లను నిర్ధారించుకునే పనిలో పడ్డారు. ఎన్నికల సంఘం మాత్రం పారదర్శకతే తమ ప్రథమ కర్తవ్యమని పునరుద్ఘాటించింది. అర్హులైన ఓటర్ల పేర్లు ఎవరివైనా జాబితాలో లేకపోయినా లేదా ఏవైనా తప్పులున్నా తక్షణమే ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఆశ్రయించవచ్చని అధికారులు సూచించారు.

# మాకో సీటు కావాలంటూ ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు సింఘ్వీ పునర్నియామకం కేవలం లాంఛనం మాత్రమే. అసెంబ్లీలో సంఖ్యా బలం పరంగా కాంగ్రెస్ పార్టీకి ఒక రాజ్యసభ సునాయాసంగా దక్కుతుంది. పార్టీకున్న 66 స్థానాలకు తోడు సీపీఐ సభ్యుడు బలంతో పార్టీకి 67 స్థానాల బలముంది. 40 మంది మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఒక అభ్యర్థి గెలిస్తే రెండో అభ్యర్థి గెలుకోసం మిగిలిన 27 మందితో పాటు మరో 13 మంది మద్దతు అవసరం. రాజ్యసభ ఎన్నిక కేంద్ర ఎన్నికల కమిషన్ పరిధిలో సీక్రెట్ బ్యాలెట్ పద్దతిలో జరుగుతుంది కాబట్టి పార్టీలు ఇచ్చే విప్ చెల్లదు. కాబట్టి ఇతరపార్టీల అభ్యర్థులు కూడా తమకు ఓటేస్తారని వ్యూహంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. ఆలెక్కన బీఆరెస్ కు దూరంగా వుంటున్న రెబల్ ఎమ్మెల్యేలు కూడాతమకే ఓటేస్తే కాంగ్రెస్ విజయం నల్లేరుపై నడకే అవుతుంది. బీఆరెస్ ఒకవేళ పోటీ కి తమ అభ్యర్థిని బరిలోకి దింపినా బీజేపీ, ఎంఐఎంలు తటస్థాగా వుండే అవకాశాలే ఎక్కువ. కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందనుకుంటున్న ఆరెండో రాజ్య సభ స్థానానికి అభ్యర్థి ఎవరనేది ఇప్పుడు పార్టీ వర్గాల్లో పెద్ద చర్చ. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలో నిలిపేందుకు రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని సమాచారం. ఇండియా కూటమి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి ఆయన పోటీలో నిలవడం, తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సమర్థకులు కూడా ఐనందున ఆయన పోటీకి పెద్దగా అభ్యంతరాలుండవని సీఎం వ్యూహం. ఆకోనంలో బీఆరెస్ కూడా ఆయన్ను వ్యక్తిగతంగా వ్యతిరేకించే అవకాశాలు తక్కువ. బీఆరెస్ రెబల్స్ కి తద్వారా ఓ కారణం చూపుకునే అవకాశం కూడా దొరుకుతుంది.పార్టీలో చాలాకాలంగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న సీనియర్లు వీ.



హనుమంతరావు, మధు యాష్కి గౌడ్, జీవన్ రెడ్డి లు తమకు అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి తమవంతు కృషిచేసామని ఇప్పడైనా తమను గుర్తించాలని హైకమాండ్ ను కన్విన్స్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ అవకాశం ఇవ్వడం ద్వారా ఢిల్లీలో తన పట్టు మరింత పెంచుకునే అవకాశం ఎక్కువగానే కనిపిస్తుంది. కే. కేశవరావు కూడా తన రెండేళ్ల రాజ్యసభ పదవీకాలాన్ని సిఘ్వీకోసం త్యాగం చేసినందున ఇప్పడు తనకు మరో అవకాశం ఇస్తరన్న అంచనాలో వున్నట్టు తెలుస్తోంది. వీరెవరికీ కాదు పార్టీ సామాజిక కోణంలో ఆలోచిస్తే మైనారిటి కోటాలో తనకు అవకాశం వస్తుందని షబ్బీర్ అలీ, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే, జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సంపత్, ఎస్టీ సామాజిక వర్గంనుంచి జాతీయ స్థాయిలో పార్టీ తరఫున గిరిజన వర్గాల కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేసిన బెలయ్య నాయక్ కి అవకాశం ఇస్తారన్న అంచనాల్లో ఆయా అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. చూడాలి పార్టీ ఎవరికి అవకాశం ఇస్తుందో.

# కేబీఆర్ పార్క్ చుట్టూ 7 ఫ్లైఓవర్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌లు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సీపీ సజ్జనార్ వెల్లడించారు. హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్కు వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కేబీఆర్ పార్కు చుట్టూ రానున్న 2 ఏళ్లలో 7 ఫ్లైఓవర్లు, 7 అండర్‌పాస్‌లు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రాత్రివేళల్లో పనులు కొనసాగుతాయని తేల్చి చెప్పారు.విశ్వ నగరంగా మారిన హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నియంత్రించేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత 12 ఏళ్లలో హైదరాబాద్ నగరంలో ఎన్నో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, స్టీల్ బ్రిడ్జిలను నిర్మించారు. దీంతో రోజురోజుకూ పెరుగుతున్న నగర జనాభాకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో గంటల తరబడి ట్రాఫిక్‌లో వేచిచూడాల్సిన దుస్థితి నగరవాసులకు కలుగుతోంది. అయితే వాటిని కూడా తప్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భవిష్యత్‌లో పెరగనున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకుంటోంది.నగరంలో రానున్న రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటీ) ప్రాజెక్ట్ పనులు జోరందుకున్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2 లోని ముగ్ధ జంక్షన్ వద్ద నిర్మిస్తున్న స్టీల్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ శుక్రవారం పరిశీలించారు. జీహెచ్ఎంసీ, మేఘా ఇంజినీరింగ్ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సజ్జనార్ ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించారు.హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ లేని రోడ్ల వ్యవస్థను తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఫ్లైఓవర్




పనులు జరుగుతున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. మరీ ముఖ్యంగా కేబీఆర్ పార్కు చుట్టూ సిగ్నల్ ఫ్రీ జర్నీ కోసం రానున్న 2 ఏళ్లలో మొత్తం 7 ఫ్లై ఓవర్లు, 7 అండర్ పాస్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారుల సమన్వయంతో నగరవాసులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ఫ్లై ఓవర్, అండర్ పాస్‌లను దశలవారీగా నిర్మించనున్నట్లు వివరించారు. శుక్రవారం రాత్రి నుంచే ముగ్ధ జంక్షన్ నుంచి కేబీఆర్ పార్కు వైపు మార్గంలో 6 పిల్లర్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.అయితే రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పగలు ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కేవలం.. రాత్రి పూటే ముమ్మరంగా పనులు కొనసాగుతాయని సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ పిల్లర్ల పునాదులు పూర్తి అయ్యే వరకు మాత్రం వాహనదారులకు ఇబ్బంది ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత యథావిధిగా వాహనాల రాకపోకలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక హెచ్ సిటీ ప్రాజెక్ట్ పూర్తి అయితే కేబీఆర్ పార్క్ ప్రాంతంలో పూర్తిగా సిగ్నల్ ఫ్రీ జంక్షన్ అందుబాటులోకి వస్తుందని వివరించారు. దీంతో హైదరాబాద్ నగరంలోని సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ ప్రాంతాలకు వేగంగా, సాఫీగా ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు.అయితే ఈ నిర్మాణ పనుల కారణంగా ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు తప్పవని సజ్జనార్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని వాహనదారులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని హితవు పలికారు. రద్దీ నివారణకు ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని సూచించారు. పనులు ప్రారంభమైన తర్వాత ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేస్తామని తెలిపారు. నగర అభివృద్ధి కోసం చేపట్టే ఈ నిర్మాణ పనులకు నగరవాసులు అధికారులకు సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# మైండ్ గేమ్ ఆలోచనలో గులాబీ బాస్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజ్యసభ ఎన్నికల చదరంగంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ ఎత్తుగడలకు పదును పెడుతున్నాయి. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా సరే పోటీకి దిగడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని బీఆర్ఎస్ భావిస్తుండగా, క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. అసెంబ్లీలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేల లెక్కల ప్రకారం ఒక్కో అభ్యర్థి గెలవడానికి దాదాపు 60 ఓట్లు అవసరం. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు ఉన్న బలం రీత్యా గెలుపు సాధ్యం కాకపోయినా, ఒక మైనార్టీ అభ్యర్థిని పోటీలో నిలబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేయాలని చూస్తున్నారు. ఒకవేళ తమ అభ్యర్థికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఓటు వేస్తే, మైనార్టీల వ్యతిరేకిగా ముద్ర వేయవచ్చనేది ప్రతిపక్ష పార్టీ ఆలోచన. ఈ ఎత్తుగడ ద్వారా కాంగ్రెస్ తన అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేసుకునేలా ఒత్తిడి తేవడమే ప్రధాన లక్ష్యం.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను ఇరకాటంలో పెట్టడం కూడా ఈ పోటీ వెనుక ఉన్న మరో ఉద్దేశం. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో పార్టీలు విప్ జారీ చేసే అధికారం కలిగి ఉంటాయి. అయితే, ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుంది. ఎవరు ఎవరికి ఓటు వేశారనేది పార్టీ ఏజెంట్లకు స్పష్టంగా తెలుస్తుంది. పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి ఓటు వేస్తే పదవి పోతుందనే భయం ఒకవైపు, సొంత పార్టీకి వ్యతిరేకంగా వెళ్లలేని పరిస్థితి మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. విప్ ఉల్లంఘనపై అనర్హత వేటు పడుతుందా లేదా అనే అంశంపై సుప్రీంకోర్టులో గతంలో భిన్నమైన తీర్పులు ఉన్నా, రాజకీయంగా వారిని దోషులుగా నిలబెట్టాలని బీఆర్ఎస్ ఆశిస్తోంది.ప్రస్తుతం శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి 64 మంది సొంత ఎమ్మెల్యేలు ఉండగా, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారితో కలిపి ఆ సంఖ్య 73కి పెరిగింది. ముగ్గురు పోటీలో ఉంటే రెండు స్థానాలను గెలవడానికి కావాల్సిన ఓట్లు సుమారు 80




ఓట్లు. మజ్లిస్ మద్దతుతో సాధించడం పెద్ద కష్టమేమీ కాదు. మజ్లిస్ పార్టీ మద్దతు కూడా కాంగ్రెస్‌కే ఉండే అవకాశం ఉండటంతో సంఖ్యాపరంగా అధికార పార్టీకి ఎటువంటి ఢోకా లేదు. బీఆర్ఎస్ పోటీ పెడితే మాత్రం ప్రతి ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చినా అది ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడిని పెంచుతుందిగెలుపు అవకాశాలు లేవని తెలిసినా బీఆర్ఎస్ మైనార్టీ కార్డును ప్రయోగించడం వెనుక ఆత్మప్రబోధానుసారం ఓటు అనే అంశాన్ని తెరపైకి తెచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ లోని అసమ్మతి నేతలు, మైనార్టీ అభ్యర్థి పట్ల సానుభూతి ఉన్నవారు తమకు ఓటు వేస్తారని బీఆర్ఎస్ ఆశిస్తోంది. ఇది కేవలం గెలుపు కోసం చేసే ప్రయత్నం కంటే కూడా, కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఉన్నాయని నిరూపించడానికి చేసే ఒక రాజకీయ ప్రయోగం. ఒకవేళ కాంగ్రెస్ లోని మైనార్టీ ఎమ్మెల్యేలు లేదా ఇతర నేతలు ఈ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తే అది బీఆర్ఎస్‌కు పెద్ద విజయంగా మారుతుంది.ఈ రాజ్యసభ ఎన్నికలు కేవలం సభ్యుల ఎంపికతో ముగిసేవి కావు. వీటి ఫలితం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. మైనార్టీ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి కాంగ్రెస్ పడే తపన, వారిని ఇబ్బంది పెట్టడానికి బీఆర్ఎస్ వేసే ఎత్తుగడలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తాయి. అభ్యర్థుల ఖరారు నుండి ఓటింగ్ ముగిసే వరకు ప్రతి అడుగు అత్యంత కీలకంగా మారనుంది. అంతిమంగా ఈ యుద్ధం సంఖ్యాబలానికి, సామాజిక వ్యూహాలకు మధ్య జరుగుతున్న పోరాటంగా మిగిలిపోనుంది.

## ప్రజారోగ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

సమగ్రంగా నమోదు చేయనున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలు, ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. మార్చి నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గైనకాలజీ, పిల్లల వైద్యం, కంటి, ఎముకలు, దంత నిపుణులతో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారు. 33 ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో వృద్ధుల కోసం ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. రక్తహీనత, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి ఐరన్ మాత్రలు పంపిణీ చేయనున్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కంటి పరీక్షలు, టీకాలు, పోషకాహారం అందించనున్నారు. ఏప్రిల్ తొలి పక్షంలో క్యాన్సర్ సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించి, క్యాన్సర్‌ను నోటిఫైడ్ వ్యాధిగా గుర్తించడం, రాష్ట్ర స్థాయి క్యాన్సర్ రిజిస్ట్రీ ఏర్పాటు, జిల్లా డే-కేర్ కేంద్రాల్లో కీమోథెరపీ సేవలను విస్తరించడం వంటి చర్యలు చేపడతారు. ఏప్రిల్ మధ్య నుంచి మే మధ్య వరకు టిబి కేసుల గుర్తింపు, డెంగ్యూ, వడదెబ్బ, అతిసారం వంటి సీజనల్ వ్యాధులపై విస్తృత స్క్రీనింగ్ నిర్వహిస్తారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోని ప్రధాన ఆసుపత్రుల్లో వడదెబ్బ చికిత్స గదులు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. మే 16 నుంచి జూన్ 9 వరకు పట్టణ పీహెచ్‌సీలను పాలీ క్లినిక్‌లుగా అప్‌గ్రేడ్ చేసి, ఐటీడీఏ ప్రాంతాల్లో సికిల్ సెల్, థలసీమియా స్క్రీనింగ్ కోసం మొబైల్ మెడికల్ యూనిట్లను ప్రవేశపెడతారు. పాఠశాలలు, హాస్టళ్లలో ఆహార భద్రత తనిఖీలు నిర్వహించి హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచనున్నారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిషన్ పురోగతిని ప్రజల ముందుకు తీసుకువస్తారు. జూన్ 7న ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## పీఠానికి కేటాయించిన భూముల్లో జలమండలి నిర్మాణ పనులు చేపట్టవద్దు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ ఫైర్ అయినట్లు సమాచారం. కాగా, 2019లో తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని, ఇది ఆ పీఠం విజ్ఞప్తి మేరకే జరిగినట్లు తెలుస్తోంది.

### బీఆర్ఎస్ ధ్వజం

శారదా పీఠం భూములు అంశానికి సంబంధించి రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తెలంగాణలో ఇళ్లు కూల్చడం అయిపోయిందని, ఇక దేవాలయాలు కూల్చడానికి కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారంటూ హరీష్ రావు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఇష్టం లేదా అంటూ ప్రశ్నించారు.

## విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయండి

-మొదటిపేజీ తరువాయి

నివేదిక ఇస్తే ఒరిగేదేముంది?ఉపాధ్యాయులారా మీకు అండగా బీజేపీ ఉంటుంది.ఇండ్ల కూల్చివేతలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం..మావోయిస్టుల విషయంలో రేవంత్ రెడ్డిది ద్వంద్వ వైఖరిఅర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారు లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. శనివారం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నారాయణ, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పు భాష తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టింది. విద్యాశాఖకు గత రెండేళ్ల నుండి మంత్రి లేరు. గత ప్రభుత్వంలోనూ విద్యాశాఖలో స్కావెంజర్లు లేరు. పేద విద్యార్థుల ఆశలు కలగానే మిగిలిపోతున్నాయ్. స్కూళ్లు ఉన్న చోట టీచర్లు లేరు. టీచర్లు ఉన్న చోట విద్యార్థులు లేరు. అందరూ ఉన్న చోట కనీస సదుపాయాలు లేవు. డ్రాపవుట్స్ సంఖ్య పెరుగుతోంది. విద్యార్థులకు ప్రోత్సాహకం లేదు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుదామంటే ఫీజులు భరించలేని పరిస్థితి. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వలేని దుస్థితి. ఉద్యోగులకు డీఏలు ఇవ్వరు. బకాయిలు ఇవ్వరు. రిటైర్డ్ ఉపాధ్యాయులకు రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వరు. విద్యా రంగం ఇన్ని సమస్యలతో కునారిల్లుతుంటే,విద్యా వ్యవస్థను ఏ విధంగా మెరుగుపర్చాలనే సోయి లేకుండా విద్యా కమిషన్ పూర్తి భిన్నంగా నివేదిక ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసలు విద్యారంగంపై అవగాహనే లేదు. విద్యా కమిషన్ లో విద్యావేత్తలు లేరు. విద్యా రంగ నిపుణులు లేరు. కనీసం విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులతో, విద్యా వేత్తలతో కూడా మాట్లాడిన దాఖలాల్లేవు. ఇవేమీ చేయకుండా ప్రభుత్వానికి ఆర్థిక భారం అవుతుందనే సాకుతో టీచర్ల జీతాల్లో కోత పెట్టాలని చెప్పడం విడ్డూరం.ప్రపంచంలో ఆదర్శవంతమైన విద్యను అందిస్తున్న దేశం ఫిన్ ల్యాండ్. ఆ దేశంలో ఉపాధ్యాయులకు, ప్రొఫెసర్లకు మాత్రమే అత్యధిక జీతాలు అందిస్తున్నారు. అందుకే విద్యలో ప్రపంచంలోనే అన్ని దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని చెప్పడమేంటి? జీతాలు తగ్గిస్తే విద్యా రంగ వ్యవస్థ బాగుపడుతుందా? దేని ప్రకారం జీతాలు తగ్గించాలని సిఫారసు చేశారు? ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వాళ్లంతా పేద పిల్లలే. అట్లాంటి పిల్లలు 35 మార్కులొస్తే పాస్ అయ్యే అవకాశముంది. కానీ ఆకునూరి మురళీ కమిషన్ మాత్రం 35 నుండి 45 మార్కులకు పెంచడం దుర్మార్గం. దీనివల్ల పేద పిల్లలంతా ఇక ఉన్నత విద్యకు వెళ్లలేరు. స్కూల్ స్థాయికే పరిమితమై ఆగిపోతారు.విద్యా రంగానికి ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు సీనియారిటీ ఆధారంగా హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇస్తున్నారు. కమిషన్ మాత్రం అందుకు భిన్నంగా నేరుగా హెడ్మాస్టర్ పోస్టుకు పరీక్షలు నిర్వహించాలని చెప్పడం విడ్డూరం. ఆకునూరు మురళి అర్బన్ నక్సలైట్ భావజాలం. ఆయన ఆధ్వర్యంలో కమిషన్ వేయడాన్ని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలోని కమిషన్ ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రభుత్వం ఏం సాధించింది.

## టీచర్లకు గట్టి షాక్.. ప్రమోషన్లు కట్.. పనిచేస్తేనే ముందుకు

**హైదరాబాద్ :** ప్రభుత్వం ఉద్యోగం వచ్చిందంటే లైఫ్‌సెట్ రా.. అంటారు. ఎందుకంటే రాజ్యాంగం వారికి అలాంటి భద్రత కల్పించింది. కానీ ప్రైవేటులు ఎలాంటి రక్షణ ఉండదు. పనిచేస్తే చేయించుకుంటారు. లేదంటే తీసిపడేసి మరొకరిని పెట్టుకుంటారు. కానీ, ప్రభుత్వ ఉద్యోగులు పని చేసినా.. చేయకపోయినా.. తొలగించడం ఉండదు. మహా అయితే సస్పెండ్ చేస్తారు. తర్వాత తిరిగి తీసుకుంటారు. ఇక పదోన్నతులు అయితే.. సీనియారిటీ పెరిగే కొద్ది వస్తుంది. ఇందులోనూ రిజర్వేషన్లు ఉంటే ఇంకా తొందరగా వస్తుంది. ఇక ప్రభుత్వ విద్య గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. 99 శాతం మంది టీచర్లకే తాము చెప్పే చదువుపై నమ్మకం లేదు. అందుకే తమ పిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లకు పంపుతారు. ఇక సర్కార్ బడికి వచ్చే పిల్లలకు మాత్రం ఏదో చెప్పాలి కాబట్టి అన్నట్లుగా పాఠాలు చెబుతుంటారు.తెలంగాణలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా చర్యలు చేపడుతోంది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ క్రమంలో ఇప్పటికే విద్యావిధానంలో మార్పులు చేసింది. అడ్మిషన్లు పెంచే బాధ్యత ఉపాధ్యాయులకు అప్పగించింది. ఇక ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియారిటీ ఆధారంగా ఉపాధ్యాయులకు ఇచ్చే పదోన్నతులు రద్దు చేసింది. ఇకపై పనితీరు ఆధారంగానే ప్రోత్సాహకాలు, పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించింది. ఐదేళ్లకు ఒకసారి ఉపాధ్యాయుల పనితీరును మూల్యాంకనం చేస్తారు.పనితీరు మెరుగుపడకపోతే, రెండేళ్ల సమయం ఇచ్చి సర్వీస్ నుంచి తొలగించే నియమాలు రూపొందించాలని కమిషన్ సూచించింది. ఈ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టేబుల్ మీద ఉంచింది. విద్యా రంగంలో నెలకొన్న నిర్లక్ష్యం, ప్రభుత్వ పాఠశాలలపై సడలిన విశ్వాసాన్ని పునరుద్ధరించడమే ఈ కొత్త నిబంధనల లక్ష్యంఈ సూచనలు తెలంగాణ విద్యా వ్యవస్థకు విప్లవాత్మక మలుపు తిప్పుతాయి. ప్రస్తుతం సేవా కాలం ఆధారంగా పదోన్నతులు వచ్చే వ్యవస్థ ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని తగ్గిస్తోంది. పనితీరు మూల్యాంకనం ద్వారా బాధ్యతను పెంచడం విద్యార్థుల ప్రయోజనానికి దారితీస్తుంది.

# జియాగూడ శ్లోక ఉన్నత పాఠశాలలో ఘనంగా 2కె26 సైన్స్ ఎక్స్పో..





**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ప్రాంతంలోని శ్లోక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సైన్స్‌ను పురస్కరించుకుని సైన్స్ ఎక్స్పో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జియాగూడ శ్లోక ఉన్నత పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్రావు పాల్గోని రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఎక్స్పో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన రక్త పరీక్షా,రక్తపోటు,గుండె పోటు తదితర సైన్స్ ఎగ్జిబిట్లను చూసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ వేడుకలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే వివిధ పరిశోధనా అంశాలపై ఆలోచింప చేయాలనే ఉద్దేశంతో సైన్స్ ఫెయిర్ వేడుకలను నిర్వహించినట్లు వారు తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని పాఠశాల డైరెక్టర్ ,ప్రిన్సిపల్ నాగేశ్వర్రావు కొనియాడారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్లు ఎం. తిరుమలరావు ,ఎస్.రతన్ ప్రకాష్ జైస్వాల్,బి.అన్వేష్,వైస్ ప్రిన్సి పాల్ వి. అమి త,కోఆర్డినేటర్ మాలతి, తదితరు లు పాల్గోన్నారు.

# పివి పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..





**మేడ్చల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శంకరయ్య హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం ఎంఈఓ శంకరయ్యను పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించడం జరిగింది. అనంతరం విద్యార్థులు చేసిన సైన్స్ కృత్యాలను ఆయన నిశితంగా పరిశీలించారు. విద్యార్థులు చేసిన కృత్యాలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని ప్రశంసించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారతదేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ తన అద్భుతమైన ఆవిష్కరణ రామన్ ఎఫెక్ట్ ను ప్రపంచానికి చాటిచెప్పిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఫిబ్రవరి 28న మనం జాతీయ సైన్స్ దినోత్సవం' జరుపుకుంటాము అని తెలియజేశారు.1928 ఫిబ్రవరి 28న సి.వి.రామన్ కాంతి పరిక్షేపణం గురించిన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారని,ఈ ఆవిష్కరణకు గానూ ఆయనకు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించిందని అన్నారు.విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ పొందిన మొదటి భారతీయుడు,ఆసియా ఖండపు మొదటి వ్యక్తి సర్ సివి రామన్ అని కొడియాడారు. ఆయన గౌరవార్థం 1986లో భారత ప్రభుత్వం ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవం గా ప్రకటించిందని పేర్కొన్నారు .దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని,కొత్త ఆవిష్కరణలను ప్రదర్శించడం నేటి యువత లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.విజ్ఞాన శాస్త్రం అంటే కేవలం ప్రయోగాలు చేయడం మాత్రమే కాదు,ప్రకృతి రహస్యాలను ఛేదించే నిరంతర అన్వేషణ అని తెలిపారు.అదేవిధంగా సైన్స్ అనేది ఒక సబ్జెక్టు మాత్రమే కాదు,అది ఒక ఆలోచనా విధానం అని,మూఢనమ్మకాలను పక్కన పెట్టి, ప్రతి విషయాన్ని తార్కికంగా ఆలోచించడమే సైన్స్ దినోత్సవం యొక్క అసలైన సందేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, ,అకాడమిక్ ఇం చార్జ్ అనిత ప్రియా,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్..

ప్రిన్సిపల్ అంబిక,
కారాముంగి సర్పంచ్ రవికుమార్ పాటిల్




**నాగల్ గిద్ద,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** విద్యార్థులు ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని కారాముంగి అనుభవ మంటప పాఠశాల ప్రిన్సిపల్ అంబిక అన్నారు. శనివారం సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ పేర్ ను పలువురు ప్రజాప్రతినిధులు సందర్శించి విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,సర్పంచ్ రవి కుమార్ పటేల్,గుండె రావు పటేల్,సామాజిక సేవ కార్యకర్త డాక్టర్ ఓంప్రకాష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ గా గణేష్ రెడ్డి



**రామాయంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా గణేష్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మున్సిపాలిటీ పరిధిలో సమస్యల పరిష్కారాన్ని తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.పాలకవర్గానికి ప్రజలకు అందుబాటులో ఉండి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## శ్రీఅక్షర స్కూల్ సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించిన ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** చిలకానగర్ డివిజన్ అక్షర స్కూల్ లో ఏర్పా టు చేసిన సైన్స్ ఫెయిర్ లో మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. శని వారం జరిగిన అక్షర స్కూల్ సైన్స్ ఫెయిర్ కు ముఖ్యఅతిథిగా పాల్గొని రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారినీ ఉన్నత సాయికి తీసుకెళ్లడం, ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు, విద్యార్థులు పుస్తకాలు చదివిన విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని,ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం,సృజనాత్మకత స్పష్టంగా కనిపించిందని అన్నారు.ఇవి మన దేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అక్షర హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజు,సల్ల ప్రభాకర్ రెడ్డి,విజయేందర్ రెడ్డి,రాంరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## రామగుండం పీఎం శ్రీజిల్లా పరిషత్ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు..




**రామగుండం,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** స్థానిక పీఎం శ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు హోలీ వేడుకలు వైభవంగా జరిగాయి. పాఠశాల యూత్ అండ్ ఎకో క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు ఎ.శారద అధ్యక్షత వహించారు.హోలీ పండుగ సామాజిక సమరస్యతకు,ఐక్యతకు చిహ్నమని,విద్యార్థులు వివక్ష లేకుండా సోదరభావంతో మెలగాలని ఆమె కోరారు.ఈ వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ప్రకృతి సిద్ధమైన రంగులను స్వయంగా తయారు చేసుకుని హోలీ జరుపుకోవడం విశేషం.ఎటువంటి రసాయనాలు లేని సహజ రంగులను వాడటం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం రంగులు పూసుకుంటూ ఆనందంగా గడిపారు.

## పట్టుబడిన ఇసుక వేలంపాట..

రూ.40వేలు పలికిన ఇసుక ధర..




**రామయంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** రామయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిలువచేసిన 12 ఇసుక డంపులను ఇటీవల అధికారులు సీజ్ చేశారు. ఆ ఇసుకను శనివారం వేలంపాట నిర్వహించడం జరిగింది.సర్కారు వారి పాట 30000 కేటాయించగా వేలంపాటలో ఆరుగురు పాల్గొని వేలంపాట పాడడం జరిగింది.ఈ ఇసుక డప్పులకు రూపాయిలు 40 వేలు పలికి వేలం పాటలో గెలుచుకోవడం జరిగిందని తాసిల్దార్ రజనీకుమారి తెలిపారు.అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేసిన నిలువలు ఉంచిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండలంలో ఏ గ్రామంలోనైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజనీకుమారి ఆర్ఐ మహమ్మద్ గౌస్. గోపి, కాంట్రాక్టర్లు. తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాపార్క్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ధర్నా..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలు, విద్యాసం స్థలు ,వైద్య ఆరోగ్య సంస్థలు మరియు ఇతర పరిపాలనా విభాగాల్లో సేవలందిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఇందిరాపార్క్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శులు దోయిపడి శ్రీధర్, దుర్గం శ్రీనివాస్,మరియు రాష్ట్ర కమిటీ నాయకులు సంతోష్,వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రాజమ్మద్,బాలకృష్ణ రెడ్డి,క్రాంతి కుమారు,గడ్డం జయదీష్ ,జ్యోతి, పద్మ,పులి రాజేష్,నజీర్ ,శేకర్ రెడ్డి తదితర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ విధానంలో నియమితులైన ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా నిరంతర సేవలు అందిస్తున్నప్పటికీ,ఉద్యోగ భద్రత,వేతన చెల్లింపుల పారదర్శకత,సామాజిక భద్రతా ప్రయోజనాల అమలు వంటి అంశాల్లో పలు సమస్యలు కొనసాగుతున్నాయన్నారు.ప్రధాన డిమాండ్లతో నిరసన.. రాష్ట్రంలోని అన్ని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సేవలను దశలవారీగా క్రమబద్ధీకరించే విధాన ప్రకటన,ప్రస్తుతం అమలులో ఉన్న ఏజెన్సీ వ్యవస్థను సమీక్షించి,రద్దు చేసి,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను నేరుగా ప్రభుత్వం ఖజానా ద్వారా చెల్లించే విధానం అమలు చేయాలన్నారు.ఇప్పటికే సేవలందిస్తున్న ఏ ఉద్యోగిని తొలగించబోమని స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని,పూర్తి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.ఈపిఎఫ్,ఈఎస్ఐ,మెడికల్ సదుపాయాలు, చెల్లింపు సెలవులు తదితర చట్టబద్ధ ప్రయోజనాలను కచ్చితంగా అమలు చేయాలి. వేతన చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలి.ప్రస్తుతం 2021 సంవత్సరంలో నిర్ణయించిన వేతనాలే కొనసాగుతున్న నేపథ్యంలో, గత కాలంలో ఎటువంటి వేతన పెంపు జరగక పోవడం గమనార్హం.కనీసం బిశ్వాలు కమిటీ సూచనల మేరకు ప్రతి సంవత్సరం కనీసం రూ.1,000వార్షిక వేతన వృద్ధి అమలు చేయాలి .సేవలలో ఉన్న సమయంలో మరణించిన లేదా పదవీ విరమణ చేసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు కనీసం రూ.10,లక్షల ఆర్థిక సహాయం అందించే విధానాన్ని అమలు చేయాలి. మహిళా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు చట్టబద్ధంగా వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ఉద్యోగులు మౌన ప్రదర్శన,అర్ధనగ్న నిరసన,ఒంటి కాలు ప్రదర్శన,భిక్షాటన రూపంలో ప్రతీకాత్మక కార్యక్రమాలు నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తపరిచారు.రాష్ట్ర పరిపాలనలో కీలక భాగస్వాములుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం అత్యవసర అంశంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# ఘనంగా స్థానిక మంజీరా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం..







**రామాయంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** నోబెల్ బహుమతి అందుకున్న సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుక్కున్న రోజు సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక మండల విద్యాదికారి శ్రీనివాస్,మండల రెవెన్యూ తాహసి ల్దార్ ఆఫీసర్ రజిని కుమారి, డాక్టర్ తిరుపతి,లు సైన్స్ ఎగ్జిబిషన్ ని ప్రారంభించారు. వచ్చిన అతిథులు మాట్లాడుతూ...నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని,వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని, ఇప్పుడు ప్రతిదీ ఇది ఎలా వచ్చింది.? ఏ విధంగా పనిచేస్తుంది అనేటువంటి ఆలోచనలతో ఉన్న వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు అని తరగతి గది పుస్తకాలలో చదువు కున్నటువంటి విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో నేర్చుకుంటారు. అలానే సైంటిఫిక్ థింకింగ్ ఎలా .విద్యార్థిని, విద్యార్థులు300కు పైగా సైన్స్ ఎగ్జిబిట్లను లను ప్రదర్శించారు. ఇందులో భాగంగా ఏఐ డాక్టర్ ఏ విధంగా ఉపయోగ పడుతుంది అంటే చెట్టుకి వచ్చే రోగాలది ముందుగానే గుర్తించడం చెట్టుకి ఎంత నీరు కావాలి.? ఎలాంటి మందులు వేయాలి ఆ చెట్టు ఏ చెట్టు అనేది సైంటిఫిక్ నేమ్స్ దాని కాలం ఎంత అనే విషయాలన్నింటినీ వివరిస్తుంది .రోబో, చంద్రయాన్ 3, చంద్రమండలం,ఎర్త్ క్వేక్ అలారం ఫైర్ ఇంజన్,హైడ్రాలిక్ కార్,చేనేత పనివారు కుమ్మరి, కమ్మరి,బీడీ కార్మికులు దారమును చేతితో చుట్టడానికి బదులుగా హైడ్రాలిక్ మిషన్ ద్వారా చుట్టడం చూపరులను ఆకట్టుకుంది .టాకింగ్ రోబో,డయాలసిస్ సిస్టం,డిఎన్ఏ పరీక్ష మైక్రోస్కోప్ పరీక్ష హ్యాండ్ వాష్,రాకెట్ లాంచర్, డయాలసిస్ చేసే విధానం,కత్తిరించే మిషన్లు,రైలు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సిగ్నల్స్,పర్యావరణ కాలుష్యంని నియంత్రించే ప్రదర్శనలు తక్కువ ఖర్చుతో చేసిన వాషింగ్ మెషిన్ నీ విద్యార్థులు ప్రదర్శించారు.రజిని కుమారి మాట్లాడుతూ. ..పిల్లలు చాలా చక్కటి న మూనాలు చేశారని ఆదిమానవులు నివశించే గుహ, వ్యవసాయము, ప్లాస్టిక్ నివారణ ఏఐ డాక్టర్,గేమింగ్ విధానంలో మంచి ఆహారాన్ని తీసుకుంటే నిచ్చెన ఎక్కి పైకి వెళ్తారని ఆరోగ్యం ఆయుష్షు పెరుగుతుందని,చెడు అలవాట్లు జంక్ ఫుడ్ శీతల పానీయాలు లాంటివి తాగితే మ్యాగీ పాస్తా ఇలాంటి ఆహారాన్ని తింటే కైలాసంలో పాము మింగినట్టుగా కిందికి వెళ్తారని చక్కగా వివరించడం జరిగింది.ఇది చాలా బాగా ఉందని, పిల్లలని మెచ్చుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ... సైన్స్ గురించి వివరించారు ఎప్పుడు,ఎక్కడ,ఎలా అనే ప్రశ్నలతో అనేక విషయాలు తెలుసుకోవచ్చని గాలి నీరు,నిప్పు ఇవి లేనిదే మానవ మనుగడ లేదని కాలుష్యం లేకుండా చూసుకోవాలని ప్లాస్టిక్ నివారించాలని చెప్పడం జరిగింది.కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి మాట్లాడుతూ...మంజీర పాఠశాలలో ప్రతి సంవత్సరము జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల ఆలోచనలు రేకెత్తించ డం కోసం వారిలో ఎంతోమంది బాల శాస్త్రవేత్తలు ఉన్నారని వారే రేపటి తరాలలో ఎన్నో ఆవిష్కరణ లు చేసి గొప్పగా అవుతారని ఆశిస్తున్నాం..ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ప్రిన్సిపల్ సురేష్ కుమార్,మౌనిక మీనా, సౌమ్య, సుధాకర్,శ్రీశైలం,సాగరిక రమ్య, శ్రీనీత అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా.

గున్నాల రంగారెడ్డి.



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** తెలంగాణాలో సియం రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పేదవాడికి గూడు కల్పించాల్సింది పోయి,ఉన్న ఇళ్లను కూల్చి రోడ్డున పడేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే .?అని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి నిప్పులు చెరిగారు.ఈ సందర్బంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ...ఖమ్మం నగరం వెలుగుమట్ల(వినోబా భావే కాలనీ)లో కాంగ్రెస్ ప్రభుత్వం దమనకండతో నిర్దాక్షిణ్యంగా జరిపిన అక్రమ కూల్చివేతలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు,కాంగ్రెస్ సర్కార్ అవలంబిస్తున్న దమనకాండపై స్థానిక మంత్రుల అక్రమ ప్రయోజనాలపై ఘాటు విమర్శలు చేశారు. వెలుగుమట్ల భూముల నేపథ్యాన్ని వివరిస్తూ గున్నాల రంగారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. భూదాన్ అంటేనే పేదల ఆస్తి అనాడు వినోబా భావే,వారి స్ఫూర్తితో నిరుపేదలకు ఇచ్చిన భూమి ఇది అన్నారు.2014ఏప్రిల్లో అప్పటి ప్రభుత్వం 1895 మందికి 100 గజాల చొప్పున పక్కాగా పట్టాలు ఇచ్చింది.ఇవాళ ఏ అధికారికి,ఏ మంత్రికి కూల్చివేతలు అక్రమం అని చెప్పే దమ్ము ధైర్యం లేదని గున్నాల రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రానున్నకాలంలో కెసిఆర్ నాయకత్వంలో నిరాశ్రయులైన 1895మందికి గృహాలు నిర్మించి ఇస్తారని కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు.

## టైలర్స్ డే సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్,లకు సన్మానం..



**ఖమ్మం,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సెంటర్ లో భారీ ర్యాలీ నిర్వహించి మండల టైలర్స్ యూనియన్ తరపున సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోహన్ మాట్లాడుతూ....వస్త్రాన్ని అందంగా మలచి మన అందాన్ని పెంచేవారు టైలర్స్ అందమైన వస్త్రాలు మనిషికి గౌరవాన్నే కాదు.. ఆత్మవిశ్వాసాన్ని ఇస్తాయి.ఆ నమ్మకానికి రూపం ఇచ్చే వారే టైలర్లు,ఆత్మీయ టైలర్ సహోదరులందరికీ టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామవరపు వెంకటేశ్వరావు బైర్ల కాంతారావు మాద్రెల శ్రీనివాసరావు చింతపల్లి నరసరావు,యాస రంగారావు,షఫీ వాలి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడమే సైన్స్ ఫేయిర్..

ప్రభుత్వపాఠశాల విద్యార్థుల ప్రతిభ..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి28 (సూర్యరేఖ)** సైన్స్ డే (విజ్ఞానశాస్త్ర) దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం అక్కపెల్లిగూడ ప్రభుత్వ పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.పాఠశాలలోని విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని ఉపయోగించి కొత్త కొత్త పరికరాలను ఉపయోగించి, వస్తువులను స్వతహాగా తయారుచేసి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో ఆవస్తువుల పనితీరును వివరిస్తూ చూపరులను ఆకట్టుకున్నారు .పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ..ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో ఏర్పాటు చేయడం వల్ల పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను అందరికీ తెలిసేలా పిల్లల భవిష్యత్తులో దాగి ఉన్న ఉత్సాహాన్ని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తెలుసుకునేలా ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల ఉత్సాహమే తల్లిదండ్రులను ఆకట్టుకునేలా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అంకం కరుణ,పనస మౌనిక విద్యా వాలంటీర్ల బృందం పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం& శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు...





**శివంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో రెండవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ పెద్దమ్మతల్లిని దర్శించుకోవడం జరిగింది.అలాగే నూతన గృహప్రవేశాలు రుప్ల తాండ గ్రామపంచాయతీ పాండ్యా తండా కాట్రోజ్ బుజ్జి...అల్లిపూర్ గ్రామానికి చెందిన సంద బిక్షపతి వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన 5లక్షల ఆర్థిక సాయంతో తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగింది.ఈ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని గృహప్రవేశం చేసి వారికి పట్టు వస్త్రాలను పెట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్,మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్, రాధాకృష్ణ,రూపుల తండా సర్పంచ్ కిషన్ నాయక్,అల్లిపూర్ సర్పంచ్ చింతల కుమార్,మన్నె శ్రీనివాస్,వెంకటేష్.చిన్న కృష్ణ,బాలరాజు తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# బీరప్పగడ్డ నివాసి కుటుంబానికి అండగా నిలిచిన ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)

**ఉప్పల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజక వర్గ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)తన టీమ్ సభ్యుడు, అత్యంత సన్నిహితుడు రాజు తండ్రిని పరామర్శించడానికి ఉప్పల్ టీఎక్స్ హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించి అండగా నిలిచారు.ఆయన బీరప్పగడ్డ ప్రాంతానికి చెందినవారు.ఇటీవల ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజు కుటుంబం మా కుటుంబానికి చిన్నప్పటి నుంచే ఎంతో ఆప్తంగా ఉంది.ఈ క్లిష్ట సమయం లో వారికి ధైర్యం చెప్పడం బాధ్యతగా భావించారు.ఆసుపత్రిలో వైద్యులను మరియు హాస్పిటల్ మేనేజర్‌ను కలిసి రోగి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకుని,ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశాను.రాజుకు ధైర్యం చెబు



తూ,' 'మీరు బలంగా ఉండండి,ఆయన త్వరలోనే కోలుకుంటారు"అని నమ్మకం కలిగించా ను. అలాగే కుటుంబానికి తక్షణ సహాయంగా కొంత ఆర్థిక సహాయం అందజేశాను."మీకు ఎప్పుడైనా, పగలు లేదా రాత్రి ఏ సమయంలో అయినా సహాయం అవసరమైతే నన్ను సంప్రదించండ



.ఎప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చాను.అలాగే రోగి భార్య,కుమార్తెను కలిసి, ఈ కష్టకాలంలో నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని, మీ కుటుంబానికి పూర్తి మద్దతు అందిస్తానని భరోసా ఇచ్చారు.

# శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..







వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెరుగుతోంది..
మండల విద్యాధికారి రమేష్ రాథోడ్,ప్రిన్సిపాల్ ఎం. రమేష్

**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని మండల విద్యాధికారి రమేష్ రాథోడ్, ప్రిన్సిపాల్ ఎం.రమేష్ అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీచైతన్య పాఠశాల ప్రాంగణంలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు సివి రామన్ స్ఫూర్తితో సైన్స్ ప్రతిష్ఠాన్ని ప్రదర్శించేలా ప్రయోగాలు, మోడళ్లు, పోస్టర్లు ఏర్పాటు చేసి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రమేష్ రాథోడ్,ప్రిన్సిపాల్ ఎం. రమేష్ లు పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి తిలకించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...విద్యా ర్థులు శాస్త్రీయ ఆలోచనలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూ చించారు .వైజ్ఞానిక ప్రదర్శన వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయో జనాలు ఉన్నాయన్నారు.ప్రతీ యేడాది కొక రోజు కాకుండా ప్రతి మూడు నెలల కొకసారైనా పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిం చుకోవాలని సూచించారు.ఈ ప్రదర్శనలో విద్యార్థు లు 60కి పైగా ప్రదర్శనలు తయారు చేశారు. ఇందులో పలు ప్రదర్శనలు సందర్శకు లను ఆకట్టుకున్నాయి.వీరిని పాఠశాల యాజమా న్యం,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎజియం అరవింద్ రెడ్డి,కోర్డినేటర్ నాగరాజు మంద మర్రి శ్రీచైతన్య స్కూల్ సిబ్బందిని విద్యారు ్థల ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీన్ రవి,ప్రైమరీ ఇంచార్జి సునీత,సైన్స్ ఉపాధ్యా య బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే...రేపటి శాస్త్రవేత్తలు




సోలిటైర్ గ్లోబల్ స్కూల్ లో
ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన
ప్రిన్సిపాల్ అనిల్ వసంత్








**రాజేంద్రనగర్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో తోడ్పడతాయని సోలిటైర్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిల్ వసంత్ అన్నారు. శనివారం కాటేదాన్ సోలిటైర్ గ్లోబల్ స్కూల్ లో విద్యార్థిని,విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శనలను విద్యార్థుల తల్లి తండ్రులు తిలకించి వాటి ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.బ్లడ్ గ్రూప్స్ ,షుగర్ టెస్ట్,హైట్ వంటి పరీక్షలు విద్యార్థులు ఉచితంగా చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...చిన్ననాటి పరిశోధనలే భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలకు పునాది అని,పిల్లల ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్స హించాలని కోరారు. విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకో వాలన్నారు.ఏ అంశంలోనైనా ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయడం నేర్చుకోవాలన్నారు. సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మెరుగైన సమాజం కోసం ఎటువంటి ప్రాజెక్టులు అవసరం అనేది విద్యార్థి దశనుంచి అలవర్చుకోవడం ద్వారా మెరుగైన సమాజం ఏర్పాటులో భాగస్వాములు అయ్యేందుకు వీలుగా ఉంటుందన్నారు.సైన్స్ ద్వారానే మెరుగైన సమాజం ఏర్పడుతుందని విద్యార్థుల ప్రదర్శనలు నిరూపించాయన్నారు.పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన వర్షం నీటి సంరక్షణ, రోబోటిక్స్, సాంకేతిక కళ,వాయు కాలుష్య నియంత్రణ, సోలార్ సిస్టం,నానో టెక్నాలజీ,అటవీ పర్యావరణ వ్యవస్థ,ప్రతిబింబం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అముక్త రెడ్డి,ఉపాధ్యాయులు మల్లేష్,అర్జున్, విశాల్, ఖాజా, సుజాత రావు,రూబీనా,సరిత తివారి, ఉమా ఐరా, రిజ్వి,లలిత, వైష్ణవి,మాధవి,రహమాత్, ఆఫ్సార్, అమృత,బబితా,మౌనిక,సునీత, లక్ష్మి, హారతి, హుమెరా,సాన ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ కేసులో క్లీన్ చిట్‌డసంబరాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు

ఉప్పల్ రామంతపూర్ లో అమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ కన్వీనర్ బంజాపల్లి సుధారాణి ఆధ్వర్యంలో సంబరాలు






**ఉప్పల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్,మాజీ ఉపముఖ్యమంత్రి మనిష్ సిసోడియాతో పాటు మరో 23మందికి లిక్కర్ కేసు విషయంలో ప్రత్యేక దర్యాప్తు సంస్థ క్లీన్ చిట్ ఇవ్వడంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు వెల్లివిరిశాయి.దేశవ్యాప్తంగా కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఉప్పల్ రామంతపూర్ లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ కన్వీనర్ బంజాపల్లి సుధారాణి ఆధ్వర్యంలో కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నాయకత్వానికి మద్దతుగా నినాదాలు చేస్తూ తమ ఐక్యతను చాటారు.ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ...ప్రజా సేవే తమ ధ్యేయమని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మహిళా నాయకులు,స్థానిక కార్యకర్తపాల్గొన్నారు.

## నూతన ఆర్డీవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు..



**శివంపేట,ఫిబ్రవరి28 (సూర్యరేఖ)** నర్సాపూర్ కి నూతనంగా ఆర్డీవో పదవి బాధ్యతలు చేపట్టిన రామకృష్ణని సాల్వతో సత్కరించిన కాంగ్రెస్ నాయకు లు గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత-నరసింహ యాదవ్, మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య,గ్రామ పెద్దలు వంచ సత్యనారాయణ రెడ్డి, బజారి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్,వంచ శ్రీనివాస్ రెడ్డి మరియు కుల్లాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి విగ్రహాలకు ఆర్థిక సహాయం..





**నర్సాపూర్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గ చింతకుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి విగ్రహాలకు ప్రముఖ దాత మాచనూరి శ్రీశైలం యాదవ్ పూర్తి సహకారాన్ని అందించడం జరిగింది.నగదుగా 50వేల రూపాయలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్,శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకశీచి సుదర్శన్ గౌడ్,రాధాకృష్ణ,మన్నె శ్రీనివాస్,ఎల్ఐసి శ్రీనివాస్,చింతకుంట సర్పంచ్ మహేష్ గౌడ్,మరియు యాదవ సంఘం సభ్యులు పూర్తి సహకారాన్ని అందించినందుకు యాదవ సంఘం తరఫున మాచినూరి శ్రీశైలం యాదవ్ సన్మానం చేయడం జరిగింది.ఆ స్వామివారి ఆశీస్సులు మీ కుటుంబం పైన ఉండాలని కోరుకోవడం జరిగింది కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి కార్మెల్ పాఠశాలలో జ్ఞాపకార్థం క్రీడా పోటీలు..







**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో ఫాదర్ జోలీ,ఫాదర్ చాకోల జ్ఞాపకార్థం వాలీబాల్,కోకో క్రీడా పోటీలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలకు మందమర్రి, బెల్లంపల్లి, కాసిపేట,నెన్నెల మండలాలకు చెందిన 10ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం150మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగరేణి ఫారెస్ట్ అధికారి ఆర్.నవీన్ కుమార్, మందమర్రి సీఐ పర్స రమేష్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ...క్రీడలు విద్యార్థుల దేహదారుఢ్యాన్ని, శారీరక పుష్టిని, మానసిక వికా సాన్ని పెంపొందిస్తాయని, చదువుతో పాటు ఆటల్లో నూ రాణించాలని సూచించారు.పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఫాదర్ రెక్స్ మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో రాణించే లక్ష్యంతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని విద్యార్థులను ప్రోత్సహిం చారు. తదుపరి గెలుపొందిన విద్యార్థులకు మందమర్రి సీఐ రమేష్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు అమర్ కృష్ణ, సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చి31లోపు పన్నులు రుసుములు చెల్లించండి..

బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి పిలుపు



**బెల్లంపల్లి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని గృహ యజమా నులు, వాణిజ్య సంస్థల యజమానులు202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అన్ని బకాయిలను మార్చి 31లోపు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఇంటి పన్నులు,నీటి వినియోగ బిల్లులు,వాణిజ్య లైసెన్స్ రుసుములు సకాలంలో చెల్లించాల్సిందిగా సూచించారు.పన్నులు, రుసుములు సమయానికి చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని, పారిశుధ్యం,మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరమని ఆయన తెలిపారు.ఆలస్యంగా చెల్లిస్తే జరిమానాలు, చట్టపరమైన చర్యలు ఎదురయ్యే అవకాశముందని హెచ్చరించారు.బకాయిలను వెంటనే తీర్చడం ద్వారా జరిమానాలు నివారించుకోవాలని,పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కమిషనర్ సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ట్రేడ్ లైసెన్స్ లేకుంటే కఠిన చర్యలు రూ.10వేలు జరిమానా విధించిన మున్సిపాలిటీ





**బెల్లంపల్లి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం నిర్వహిస్తున్న ఒక స్క్రాప్ షాప్ యజమానికి మున్సిపాలిటీ అధికారులు రూ.10,000 జరిమానా విధించారు. పట్టణంలోని సంబంధిత షాప్ యజమాని లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించిన మున్సిపల్ సిబ్బంది ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణ పరిధిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రతి షాప్ యజమాని తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని సూచించారు.ఇప్పటివరకు లైసెన్స్ తీసుకోని వారు, అలాగే ఏరియర్స్ ఉన్న వారు వెంటనే బకాయిలను చెల్లించాలని ఆయన తెలిపారు. నిర్దేశాలను పాటించని పక్షంలో మరింత కఠిన చర్యలు తీసుకుని జరిమానాలు విధించబడతాయని కమిషనర్ స్పష్టం చేశారు. పట్టణంలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయడానికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి..

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం..

టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు.



**కామారెడ్డి, ఫిబ్రవరి28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన చాకలి శివకుమార్ ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సర విద్యార్థి పరీక్షల పట్ల భయంతో ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఏదైనా పరీక్ష ఫెయిల్ అయిన మరొకసారి రాసుకునే అవకాశం ఉన్నదని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని విడనాడి ధైర్యంతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కళాశాల అధ్యాపకులను, తల్లిదండ్రులను సంప్రదించాలని,అంతేకాని ఆత్మహత్యలు చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని అన్నారు.

## "ప్రతి డివిజన్ మా ఇళ్లు"అనుకునే భావంతో ప్రజాసేవ చేయాలి..

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎమ్మెల్యే

ప్రేంసాగర్ రావు సమీక్షా సమావేశం..





**మంచిర్యాల,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 60డివిజన్ల అధికారులందరూ "ప్రతి డివిజన్ మా ఇళ్లు" అనుకునే భావంతో ప్రజాసేవ చేయాలని ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు సూచించారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం వివిధశాఖల అధికారులు,డివిజన్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేంసాగర్ రావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్సిపల్ వర్కర్లకు అవసరమైన వస్తువులు, యూనిఫాంలు,పనిదినసరా సామగ్రి తక్షణం అందజేయాలని కమీషనర్‌కు సూచించారు. ప్రతి డివిజన్‌లో సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని అధికారులకు సూచనలు తెలిపారు.సమీక్షా సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ అన్వేష్,మేయర్ ధర్ణి మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్,కార్పొరేటర్లు,విభాగాధిపతులు, డివిజన్ అధికారులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కులమతాల పేరుతో ఎవరిని దూషించకూడదులి

వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్



**వెల్దుర్తి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** రెండు గ్లాసుల ధోరణి విడనాడి ప్రతి ఒక్కరు కలిసిమెలిసిగా జీవించాలని కులమతాల పేరుతో ఎవరిని దూషించకూడదని తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.శనివారం వెల్దుర్తి మండలంలోని శేరిల్ల గ్రామంలో తహసిల్దార్ శ్రీనివాస్.ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు .అంటరానితనం,మూఢనమ్మకాలు, దేవాలయాల్లో ప్రవేశం లాంటి విషయాలపై అవగాహన కల్పించారు.అలాగే ఎవరైనా కులాల పేరుతో దూషించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య రవి,ఆర్ఐ నర్సింగ్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సీసీ రోడ్ల ప్రారంభోత్సవం..



**శివంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)**శివ్వంపేట మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో నియోజవర్గ ఇన్చార్జ్ శ్రీఆవుల రాజిరెడ్డి సహకారంతో ఉపాధి హామీ పనుల నిధులతో గ్రామంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ చింతల విజయ-వెంకట్రాంరెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను తన సమస్యగా స్వీకరించి గ్రామాన్ని సమస్యల రహితంగా అభివృద్ధి చేయడం తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్ ముదిరాజ్,వార్డు సభ్యులు ఉప్పల్ సంతోష్ ముదిరాజ్,గుండు అంజమ్మ వెంకటేష్,గొల్ల కవిత రమేష్,టేకులపల్లి రవీందర్ రెడ్డి, ముత్యాలు,శ్రీరాములు,లక్ష్మయ్య,యాదగిరి, వెంకటేష్, భూమలింగం, నరేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాంబండ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం...



**శివంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని పాంబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది.విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కగా బాధ్యతలు నిర్వహించారు, ప్రధానోపాధ్యాయులుగా పవన్,మండల విద్యాధికారిగా శివకృష్ణ,జిల్లా విద్యాశాఖ అధికారిగా జస్వంత్,ఆర్జెడి గా నవీన్ ఉపాధ్యాయులుగా వెన్నెల,కీర్తన,స్ఫూర్తి,శ్రీవాణి మరియు దీపక్ పాల్గొన్నారు,ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బాధ్యత నిర్వహించిన వారు అందరూ ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరమైనదని,రోజు ఉపాధ్యాయులు ఇంతలా కష్టపడుతున్నట్టు మాకు తెలియదని క్రమశిక్షణ పాటించాలని, అల్లరి చేయవద్దని ఉపాధ్యాయులు చెప్తుంటే ఏమో అనుకున్నామని,మాకు అర్థమైందని తెలిపారు,ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు,ఉపాధ్యాయులు సదన్ కుమార్, శ్రీధర్ రావు,వేణుగోపాల్ రెడ్డి,జగదీశ్వర్, చెన్ననాయక్,వామన శర్మ, శ్రీవాణి పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఉత్తర్వుల కాపీ అందజేత..



**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మందమర్రి సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులకు పదోన్నతి లభించింది.శనివారం వర్క్‌షాప్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాడర్ స్కీమ్‌లో భాగంగా అర్హత సాధించిన ఉద్యోగులకు ప్రమోషన్ ఆర్డర్ కాపీలను వర్క్‌షాప్ డివైజీఎం దూప్ సింగ్, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాదుని సుదర్శన్,లు అందజేశారు.టి.అన్వేష్ (టర్నర్),ఎస్.రాజకుమార్ (వెల్డర్),యు.కృష్ణ కుమార్ (వెల్డర్)లకు ప్రమోషన్ పత్రాలు అందించారు. ఉద్యోగులకు మంజూరైన ప్రమోషన్లు వారి సేవలకు గుర్తింపుగా భావిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులందరికి సహా ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంజనీర్లు సదానందం, శ్రీనివాస్,ఏఐటీయూసీ ఏరియా నాయకులు బానయ్య, వర్క్‌షాప్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ఎగ్గెటి రాజేశ్వరరావు,యాక్టింగ్ పి.ఎ.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా చెన్నాపూర్ లో గ్రామసభ..



**శివంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శివంపేట మండలంలోని చెన్నాపూర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించడం జరిగింది.ఇందులో ముఖ్యఅతిథిగా శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి,ఆర్ఐ నిరంజన్,పంచాయతీ సెక్రెటరీ శోభారాణి మరియు చెన్నాపూర్ సర్పంచ్ ఆకు కొమురయ్య పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా చిన్నాపూర్ సర్పంచ్ ఆకుల కొమరయ్య మాట్లాడుతూ. ..1964లో వచ్చిన పౌర హక్కుల చట్టంవివక్షను అరికట్టడంలో చారిత్రాత్మకమై నది.ఈ సందర్భంగా గుర్తు చేశారు.పౌర హక్కులు అంటే జాతి,లింగం,వయస్సులేదా వైకల్యం ఆధారంగా వివక్షకు గురికాకుండా రక్షణ పొందే హక్కు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# అత్యంత వైభవంగా న్యూజెన్ స్కూల్స్ 2025,26 ఫేర్ వెల్ వేడుకలు..







**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ లోని రూప్ గార్డెన్ ఫంక్షనల్ యందు ఆర్.కే బ్రాండు యొక్క న్యూజెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 2025,26 ఫేర్ వెల్ వేడుకలు స్వాగత వచనాలతో అత్యంత వైభవంగా పాఠశాల ప్రిన్సిపాల్ స్వేతా కాపూరి పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియె షన్ (ట్రస్మా)ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు, న్యూజెన్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ రవికుమార్ కాపూరి హాజరై జ్యోతి ప్రజ్వళన గావించి ప్రారంభించారు.కార్యక్రమంలో పదవతర గతి విద్యార్థిని,విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు విడ్కోలు పలుకుతు నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు శాస్త్రీయ,జానపద,గిరిజన నృత్యాలతో పాటు పురాతన సినిమా పాటలపై చేసిన నృత్యాల కేరింతలకు వేదిక ప్రాంగణమంతా మారుమ్రోగిం ది. పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ రవి కుమార్ కాపూరి మాట్లాడుతూ...విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని,అత్యున్నత శిఖరాలను చేరుకోవాల న్నారు.క్రమశిక్షణతో రాణించి పాఠశాల పేరు ప్రఖ్యాతులను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమ డింప జేయాలని పిలుపునిచ్చారు.ఇక్కడ చదివిన విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణిస్తున్నా రని, మీరుకూడ రాణించాలని కోరారు.మన పాఠశాల తో పాటు ఇతర ప్రాంతాలలో ఉన్న మన సంస్థలన్ని అత్యున్నత విలువలతో కూడిన విద్యనందిస్తున్నాయన్నారు .నేటి తరం విద్యార్థులు దేశం నాకేమిచ్చింది అని చూడకుండా,దేశానికి నేనేమి చేశాను,చేస్తాను అని అలోచించాలని ,ప్రశాంత వాతావరణంలో భవిశ్యత్తును రూపకల్ప ణ చేసుకోవాలన్నారు.

# యోగ ద్వారా హృద్రోగ నివారణ.. గుండె వ్యాధులకు చెక్ యోగ దివ్య ఔషదం



యోగతో దీర్ఘ కాల వ్యాధుల నివారణ,
ప్రముఖ యోగా నిపుణులు సీనియర్ యోగ తెరాపిస్ట్ డాక్టర్ డి.సత్యారెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** క్రమ బద్ధమైన జీవన శైలి,ఆహార నియమాలు, తగినంత నిద్ర,శరీరానికి సూర్యరశ్మి,విశ్రాంతితో పాటు ప్రతి నిత్యం యోగ సాధన చేసిన వారికి హృదయ సమస్యలు రాకుండా నివారించుకొ వచ్చునని ప్రముఖ యోగ నిపుణులు సీనియర్ యోగ తెరపిస్ట్ డాక్టర్ డి.సత్యా రెడ్డి వివిధ వ్యాధుల మీద అవగాహన సదస్సు నిర్వహించి ప్రసంగించినారు. యోగ ఒక గొప్ప దివ్య ఔషధమని ప్రెవేన్షన్ ఈస్ బెటర్ దెన్ క్యూర్ అనే సూక్తిని గుర్తుంచుకొని, సమస్య వచ్చిన తర్వాత డాక్టర్ల చుట్టు,హాస్పిటల్స్ చుట్టు పెరుగె త్తడం కంటే ముందే యోగ ద్వారా నివారించు కొనడం మంచిదని అన్నారు. నిత్యయోగ సాధన చేసినవారికి హృదయ సమస్యల తో పాటు అధిక రక్త పోటు ,మధుమే హం, ఉబకాయం,థైరాయిడ్,మహిళల ఋతుక్రమ సమస్యలు (పిఓసిడి )మైగ్రేన్, గ్యాస్,ఎసిడిటి,కీళ్ళ నొప్పులు,నిద్ర లేమి తదితర సమస్యలను యోగ థెరపి (చికిత్స)ద్వారా నివారించు కొనవచ్చునని అన్నారు.ప్రజల సౌకర్యార్థం ఉదయం,సాయంత్రం ప్రత్యక్ష ,అప్ర త్యక్ష ఆన్లైన్ అండ్ ఆఫ్లైన్)పద్ధతుల ద్వారా రామ ంతాపూర్ లో బాల భారతి పాఠశాల యందు ప్రత్యేక యోగ క్లాసులు నిర్వాహస్తున్నామని మార్చి 2వ తేది నుండి కొత్త బ్యాచ్ ప్రారంభిస్తున్నమని ప్రజలు ఈచక్కటి అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారుఇతర వివరములకు 924617 3775 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు ..



**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** పట్టణంలోని మార్కెట్ ఏరియాలో టైలర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మార్కెట్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో మేరు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్,గంప ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఇటీవల మేరు సంఘం గౌరవ అధ్యక్షులు రాయబారపు జనార్దన్ మృతి చెందడంతో కార్యక్రమ ప్రారంభంలో 2 నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం అతిథులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేరు సంఘం ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ...దర్జీ వృత్తి పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.టైలర్లు,బోటిక్, మిషన్,మగ్గం వర్క్ చేసే వారికి ప్రభుత్వం సబ్సిడీతో పనిముట్లను అందిస్తే పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి మరింతగా లభిస్తుందని కోరారు.వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ...టైలర్ల వ్యాపారా భివృద్ధికి అవసరమైన సబ్సిడీ రుణాలు బ్యాంకుల ద్వారా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్కెట్ వ్యాపార సంఘం ఆధ్వర్యంలో టైలర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం ఉపాధ్యక్షులు గట్ల సారంగపాణి,గంగన్న,రాయబారపు సుజిత్,కీర్తి శ్రీనివాస్, రాయ బారపు రజిత,చంద్రయ్య, వెంకటేశ్వర్లు, శివకుమార్, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్,రాము,మూర్తి,శంకర్,గౌస్,కొమురయ్య, గోపి, నరేష్, నస్రిన్, షాహీన్,శ్రీనివాస్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..






**మాసాయిపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా శు క్రవారం జరిగాయి.భారతరత్న సర్ సి.వి.రామన్ కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా నిర్వహించిన ఈ సైన్స్ ప్రదర్శనలకు ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా విద్యాశాఖాధికారిణి విజయ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని,ప్రతి విషయాన్ని హేతుబద్ధంగా ఆలోచించే తత్వాన్ని పెంపొందించుకోవాలని ఆమె సూచించారు.పాఠశాల స్థాయిలో ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని ఆమె పేర్కొన్నారు.అనంతరం జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ...ప్రయోగాలు, ఆవిష్కరణలు పుస్తకాలకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారంగా మారాలని పిలుపునిచ్చారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల నమూనాలు,సైన్స్ ప్రాజెక్టులు విశేషంగా చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల మేధస్సుకు అధికారులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, మండల విద్యాశాఖాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ కృష్ణరెడ్డి,విద్యార్థులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై డాగ్ స్క్వాడ్ తో తనిఖీ..





**వెల్దుర్తి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పలు కిరాణా దుకాణాలను శనివారం మెదక్ డాక్ స్క్వాడ్ బృందం ఆకస్మికం గా తనిఖీలు చేపట్టారు.సందర్భంగా దుకాణాలలో మత్తు పదార్థాల నిల్వలు,విక్రయాలపై ఆరా తీశారు.మత్తు పదార్థాల విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాలతో పాటు ఎక్కడైనా మత్తు పదార్థాల క్రయవిక్రయాలు జరిపితే తమకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పోలీసులు ,కిష్టాగౌడ్, సురేష్,పాండు,తదితరులు ఉన్నారు.

## ఉద్యోగంలో పదవి విరమణ తప్పనిసరి..

వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్



**వెల్దుర్తి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** విధులు నిర్వహిస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పాంపాటి రామారావు శనివారం పదవీ విరమణ చేపట్టడంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ శ్రీనివాస్ హాజరై రామారావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామారావు తమ విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరును పొందారని అన్నారు.ఇక నుండి తన శేష జీవితం ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్,ఇన్చార్జి ఎంపిఓ నవీన్,పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు..






**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** పట్టణంలోని విద్యానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో భారత మహాశాస్త్రవేత్త సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్ర ప్రాజెక్టులను ఆకర్షణీయంగా ప్రదర్శించారు. ప్రయోగాలు,మోడల్స్,పోస్టర్ల ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకత,ప్రాక్టికల్ జ్ఞానాన్ని చూపే వేదికలుగా నిలిచాయి.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ...సైన్స్ డే వేదిక విద్యార్థుల్లోని సృజనాత్మకత,పరిశోధనా చతురత వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సి.వి.రామన్ పేరిట నిర్వహించే యువ జనియస్ అవార్డులు,సైన్స్ పోటీలు ,ప్రోగ్రాముల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి,పరిశోధనా దృక్పథం మరింత పెరుగుతున్నదని ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులు ఒకరితో ఒకరు ఆలోచనలు పంచుకుని, అభిరుచి కలిగిన ప్రాజెక్టులను టీమ్ గా తయారు చేసే ప్రేరణా వేదికలుగా మారుతున్నాయని,సైన్స్ పట్ల మక్కువ పెంచుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు ఉపాధ్యాయుడు రాజ్ కుమార్,చైర్మన్ స్వాతి, సమైక్య సంఘ ఆర్పీలు అరుణ,జ్యోతి,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం లోని మీర్పేట్ హెచ్.బి.కాలనీ 786ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం గొప్ప సేవా కార్యక్రమమని సయ్యాద్ ఇక్బాల్ ఎం ఏ.అశ్వక్,ఎంఏ.పర్వేష్, యామినోస్ ,హబీబ్, అలీమ్ ని ప్రశంసించారు. మతసామరస్యం, ఐకమత్యం సమాజానికి బలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజీజ్ ,సురేష్, మల్లికార్జున్, భాష,భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ ముదిరాజ్,గోపాల్ యాదవ్, నాగిళ్ల,బాల్ రెడ్డి,ప్రభుగౌడ్,సురేష్ గౌడ్, జెమిని, సుదర్శన ముస్లిం సోదరులు మరియు ప్రజలు,తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మండల పంచాయతీ అధికారి మృతి..



**మంచిర్యాల,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మంచిర్యాల పట్టణంలోని ఐబి సమీపంలో శనివారం జరిగిన రోడ్డుప్రమాదంలో మందమర్రి మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న ములకల సత్యనారాయణ( 52)దుర్మరణం చెందారు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, సత్యనారాయణ రామ్‌నగర్‌లోని తన నివాసం నుండి విధుల కోసం బయలుదేరి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీరాంపూర్ నుండి లక్షెట్టిపేట దిశగా వెళ్తున్న టీఎస్ 19టిఏ 4929లారీ అతి వేగంగా వచ్చి ఆయన ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్‌ను వెనుక నుండి ఢీకొట్టింది.ఈ ఘటన స్థలంలోనే సత్యనారాయణ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పట్టణ ఎస్ఐ తిరుపతి పేర్కొన్నారు.

## చిన్న గొట్టిముక్కల పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..



**శివంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని జడ్పీహెచ్ ఎస్ చిన్న గొట్టిముక్కుల పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థిని, విద్యార్థులు ప్రాజెక్టులను తయారు చేసే ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ బుచ్చనాయక్ హాజరైనారు.ఈ సైన్స్ దినోత్సవం జరపడం వలన విద్యార్థుల ప్రతిభ వెలికి రావడం వారిలో సృజనాత్మక పెంపొందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు .విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో సైన్స్ ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు ఇందుమతి,శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, సత్యనారాయణ,మరియు నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి..

జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేఖ

**మంచిర్యాల,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ యాత్రికరణ ఆర్.కె.వి.వై.ఎస్.ఎం.ఎ.ఎం.2025-26 సంవత్సరానికి గాను జిల్లాకు 10వ్యవసాయ డ్రోన్లను కేటాయించడం జరిగిందని,ఇందులో 3డ్రోన్లు మంచిర్యాల డివిజన్,3 డ్రోన్లు చెన్నూర్ డివిజన్,2డ్రోన్లు బెల్లంపల్లి డివిజన్,2 భీమిని డివిజన్ లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించడం జరిగిందని తెలిపారు.ఈ డ్రోన్లను 40 శాతం 4 లక్షల రూపాయల రాయితీపై అందించడం జరుగుతుందని,జిల్లాలోని ఎఫ్.పి.ఓ.లు/స్వయం సహాయక సంఘాలు /ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రూప్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఉద్యానవన,ఆయిల్ పామ్ యంత్ర పరికరాలకు వ్యక్తిగతంగా రైతులు దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత ఎ.డి.ఎ.లు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రూప్ క్యాటగిరి క్రింద డ్రోన్లు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి అని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేఖ తెలిపారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ..



**మంచిర్యాల, ఫిబ్రవరి28 (సూర్యరేఖ)** మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతిపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహిస్తున్నారు.

## ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ..



**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సభ్యులు పరీక్షలకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు.శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు ప్యాడ్లు,పెన్లు,స్కేలు తదితర పరీక్షా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజిమొద్దీన్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న చాలా మంది విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారని,పరీక్షా సామాగ్రి కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. అందుకే దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థులు పదో తరగతి పరీక్షలను జీవిత విజయానికి తొలి మెట్టుగా తీసుకొని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా సహకరించిన బిర్లా ఓపస్ మేనేజర్ దాడి రాజుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ,సంస్థ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్,జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజు, సభ్యులు ఎండీ జావిద్ పాషా,అన్వేష్ సూర్య, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ డైరెక్టర్ స్రగ్విణి వేముల జన్మదినం సందర్భంగా మానసిక వ్యాధిగ్రస్తులకు అన్నదానం..




**మంచిర్యాల,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ఆర్ట్ డైరెక్టర్ స్రగ్విణి వేముల జన్మదినం సందర్భంగా శనివారం మంచిర్యాల కాలేజీ రోడ్డులోని కల్వారి ఆశ్రమంలో మానసిక వ్యాధిగ్రస్త అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .బెల్లంపల్లి చౌరస్తాలోని న్యూఇండియా కూలర్స్ నిర్వాహకులు అశోక్ వేముల తమ కూతురు స్రగ్విణి వేముల పుట్టినరోజు పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ జాతీయ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్,అశోక్ వేముల మాట్లాడుతూ...ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న కుమార్ గొప్ప మానవతావాది అని,వివిధ కారణాల వల్ల మానసిక సమస్యలకు గురై వీధులపై చేరిన అనేకమంది అభాగ్యులకు ఆశ్రయం,భోజనం,వైద్యసేవలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలను సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నేటి రోజుల్లో పుట్టినరోజులను డీజేలు,వినోద కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించే పరిస్థితుల్లో,వేముల అశోక్ కుటుంబం ఆర్భాటాలకు దూరంగా ఉండి,నిజంగా సహాయం అవసరమైన వారిని ఆదుకునే నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయమని నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, సీనియర్ రిపోర్టర్ కలువచర్ల లక్ష్మీనారాయణ,రామగిరి రాజన్నచారి,అశోక్ వేముల,ముల్కల కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ పొందిన అధికారికి ఘన సన్మానం..



**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** సింగరేణి సంస్థలు సుదీర్ఘకాలం సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న సర్వే డిపార్ట్ మెంట్ సూపరెండెంట్ (జిఎం ఆఫీస్)గుబ్బల వెంకటేశ్వరరావును ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సన్మాన సభలో ఏరియా జిఎం,జిఎం కార్యాలయం అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి అనివార్యమన్నారు.పదవి విరమణ పొందిన అధికారి సుదీర్ఘ కాలం సంస్థకు సేవలందించి సంస్థ అభివృద్ధికి కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్,డిజిఎం పర్సనల్ అశోక్, ఏరియా సర్వేఅధికారి దేశాయ్,జిఎం కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం..






**నారాయణఖేడ్,ఫిబ్రవరి28 (సూర్యరేఖ)**తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ (బాయ్స్1) నారాయణఖేడ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ రాములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అనేక వినూత్న నమూనాలను రూపొందించి ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి,శక్తి సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన నమూనాలను అందరినీ ఆకట్టుకున్నాయి.ఉత్తమ నమూనాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. పాఠశాల విజ్ఞనశాస్త్రం ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి మరియు ఆస్రా సుల్తానాలను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి సి.వి రామన్ లాంటి శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.విజ్ఞానం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని,ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ సంజీవ్ నాయక్,స్కూల్ కోఆర్డినేటర్ మొహమ్మద్ జాకిర్,పీ.ఈ.టి అజీజ్, పీడీ సంతోష్,ఉపాధ్యాయులు నవనీత,బుజమ్మ,సుధీర్, రవీందర్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజ రక్షణలో సుదీర్ఘ సేవలందించిన పోలీస్ అధికారులకు ఘన సత్కారం..

సమాజ శ్రేయస్సు కోసం పనిచేసేది పోలీసులే..
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**మంచిర్యాల,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని,ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు ఇకనుంచి వారి కుటుంబాల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఘనంగా సత్కరించారు.పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్సై నక్క శామ్యూల్ పాల్ సీసీఎస్ మంచిర్యాల, మందమర్రి అదనపు ఎస్సై నూనే శ్రీనివాస్,ఏఎస్ఐ హెచ్ వెంకటేష్ బాబు గోదావరిఖని వన్ టౌన్,ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎండి అలీముద్దీన్ సిఏఆర్ రామగుండం,హెడ్ కానిస్టేబుల్ ఎం విజేందర్రెడ్డి జూలపల్లిని పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడం తోపాటు జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... తమ కుటుంబ క్షేమంకన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమే నన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతోపాటు కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వారున్నారన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్,ఆర్ఐ లు శేఖర్,మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగంతో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా విద్యానికేతన్ హైస్కూల్లో నేషనల్ సైన్స్ డే వేడుకలు..

కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** విద్యార్థి దశ నుంచే వైజ్ఞానిక అంశాలపై అవగాహన పెంపొం దించాలని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.కష్టపడి చదువుకున్న వారికి విజ్ఞనపరంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని వివరించారు. కాటేదాన్ డివిజన్లోని బాబుల్ రెడ్డి నగర్లోని విద్యానికేతన్ హైస్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలను నిర్వహించారు.ప్రముఖ శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ విద్యానికేతన్ హైస్కూల్లో నేషనల్ సైన్స్ డే(జాతీయ విజ్ఞాన దినోత్సవం)వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటు తూ వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శిం చారు .పర్యావరణ పరిరక్షణ,సౌర శక్తి,కాలుష్య నివారణ,రోబోటిక్స్ వంటి అంశాలపై విద్యార్థులు తయారు చేసిన నమూనాలు సందర్శ కులను విశేషంగా ఆకట్టుకున్నాయి .పాఠశాల ల్యాబ్లో విద్యార్థులు చిన్న చిన్న ప్రయోగాలను స్వయంగా చేసి చూపిస్తూ,వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను వివరించారు.సైన్స్ మన నిత్య జీవితంలో ఎంత ముఖ్యమైందో, మూఢనమ్మ కాలను వదిలి శాస్త్రీయ దృక్పథాన్ని ఎలా అలవర్చుకోవాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ప్రశంసా పత్రాలు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయని, భవిష్యత్తులో వీ రంతా గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ రాథోడ్,కాటేదన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రాజ్ యాదవ్,వెంకటరమణ,ఉప్పల్ శ్రీను, రామకృష్ణ,జె.సునీల్,సింహాద్రి,అనిల్, రిషి,బొం బాయి రవి,అశోక్ కుమార్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి 60వేల ఎల్ఓసి అందజేసిన మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు..



**రామయంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ప్రాణం పోసే చికిత్స కోసం తలుపు తట్టిన ఒక పేద కుటుంబం..ఆశలన్నీ అస్తమిస్తున్న వేళ ఆ కుటుంబానికి అండగా నిలిచిన మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు రామాయంపేట మండల మండలం రాయలపూర్ గ్రామానికి చెందిన రాగి సందీప్ చికిత్స కోసం తడబడుతున్న కుటుంబానికి 60వేల ఎల్ఓసి మంజూరు చేసి కన్నీళ్లను ఆశల కిరణాలుగా మార్చిన ఘటన హృదయాలను కదిలిస్తుంది.ఆర్థిక ఇబ్బందులతో వైద్యం మధ్యలో ఆగిపోతుంది మొన్న భయంతో ఉన్న కుటుంబానికి ఈ సహాయం జీవనాధారంగా మారింది.మా బిడ్డ ప్రాణం కాపాడిన దేవుడే ఎమ్మెల్యే అంటూ కుటుంబ సభ్యులు భావోద్వేగం తో స్పందించారు.ప్రజల బాధను తమ బాధగా భావిస్తూ అవసరమైన వేల వెంటనే స్పందించే ప్రజానాయకత్వానికి ఇది మరో ఉదాహరణగా నిలిచింది.మెదక్ జిల్లా ప్రజలకు అండగా నిలుస్తూ,అవసరమైన వేళ అశ్రయంగా మారుతు న్న మెదక్ శాసనసభ్యులు మైనాంపల్లి రోహిత్ రావు మరోసారి మానవతా హృదయాన్ని చాటారు. రామాయంపేట మండలం రాయల పూర్ గ్రామానికి చెందిన రాగి సందీప్కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.60 వేల ఎల్ఓసీ మంజూరు చేయించి కుటుంబానికి ఊరటని చ్చారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్న సందీప్ కుటుంబం ప్రజాప్రతినిధులను ఆశ్రయించగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రూ.60 వేల ఎల్ఓసీ మంజూరు చేయించారు. దీంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు మాట్లాడుతూ...ప్రజల కష్టసుఖాల్లో ఎమ్మెల్యే ఎప్పుడూ ముందుంటారని అన్నారు.అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందే సహాయాన్ని అందించేం దుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, సంతోష్,స్వామి,సత్యం, యాదగిరి, రాము, యాదగిరి ,రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నా రు. ప్రజా సమస్యలపై తక్షణ స్పందన, అవసరమైన వారికి ఆర్థిక సాయం అందించడం లో ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు చూపుతున్న చొరవకు స్థానికులు అభినందనలు తెలియజ ేస్తున్నారు .ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ సహాయం నిలిచిందని గ్రామస్థు లు అభిప్రాయపడ్డారు.

## ఏస్కిల్లో పౌర హక్కుల దినోత్సవం..




**నాగల్ గిద్ద,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మండల పరిధిలోని ఎస్కి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ఐ హనుమంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...ఎవరిపైన వివక్ష చూపరాద న్నారు.దీంతోపాటు స్వేచ్ఛ సమానత్వం సోదరుభావంతో గ్రామంలో కలిసిమెలిసి మెలగాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ యాదవ్,పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## పర్సనల్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం..



**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలోని పర్సనల్ విభాగం అధికారులతో ఏరియా డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్ అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.పర్సనల్ డిపార్ట్ మెంట్ అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో ఉద్యోగుల వివరాల నమోదు,గ్రాట్యుటీ చెల్లింపులు, కారుణ్య నియామకాల పురోగతి,కోర్టు కేసుల వివరాలు వంటి అంశాలపై సమీక్షించారు.అనంతరం డీజిఎం మాట్లాడుతూ...ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పొందవలసిన టర్మినల్ బెనిఫిట్స్ నిర్దిష్ట గడువులోపు అందేలా చర్యలు తీసుకోవాలని,కారుణ్య నియామకాల ప్రక్రియను ఆలస్యం చేయకుండా అర్హులైన వారికి వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకో వాలని,ఎలాంటి లోపాలు లేకుండా సరి చూసుకోవాలని సూచించారు.పెండింగ్ లో ఉన్న కోర్టు కేసుల గురించి కూడా సమీక్షించి జీరో పెండెన్సీ దిశగా ప్రతీ ఒక్క అధికారి పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ మహమ్మద్ ఆసిఫ్,సీనియర్ పర్సనల్ అధికారి కార్తీక్, వంశీ,కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి..

రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురళి




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహనను కలిగి ఉండాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురళి ఆకాంక్షిం చారు.శనివారం ఉప్పర్పల్లిలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పౌర హక్కుల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...పౌర హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .విద్యార్థి దశ నుంచే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుం దని వివరించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సారిత,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాను ప్రకాశ్,సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అర్షద్, జీహెచ్ఎంసీ విభాగం శ్రీశైలం,అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు సన్నా జగన్, ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పలుగుచెరువు మహేష్,అనుముల జాన్ పాల్,పెంజర్ల మోహన్, ఆర్జెఎన్ఆర్ నవజ్యోతి యువజన సంఘం అధ్యక్షుడు మంగళారం శ్రీనివాస్,యాదయ్య,వెంకటేష్,యువనాయకులు హేందర్, విశాల్, బంటీ, సుభాష్, కిరణ్,రాజు,సాయి,శ్రీనివాస్,రామ్ చరణ్,ఇతర నాయకు లు ,స్థానిక పౌరులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పనిపడుతున్న పోలీసులు

**హైదరాబాద్ :** మొన్న ఆపరేషన్ ఆక్టోపస్.. ఇప్పుడు ఆపరేషన్ క్రాక్డౌన్ పేరుతో సైబర్ నేరస్థుల పని పడుతున్నారు తెలంగాణ పోలీసులు. ఇటీవల 16 రాష్ట్రాల్లో భారీ ఆపరేషన్ చేపట్టిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్.. ఇప్పుడు సొంత స్టేట్పై గుర్తిపెట్టింది. మ్యూల్ అకౌంట్స్పై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఇటీవల దేశవ్యాప్తంగా ప్యాన్ ఇండియా ఆపరేషన్ నిర్వహించింది తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీస్ వింగ్. ఏకకాలంలో 16 రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి.. అతిపెద్ద సైబర్ క్రైమ్ ముఠాను పట్టుకున్నారు. ఆక్టోపస్ పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్లో వందమందికి పైగా సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు.ఆక్టోపస్ పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్లో హైదరాబాద్ కేంద్రంగా మ్యూల్ అకౌంట్స్ బండారం బయటపడింది. నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు పాల్పడుతున్న వారి గుట్టురట్టైంది. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. వారితో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. విచారణలో అసలు సంచలన విషయాలు వెల్లడయ్యాయన్నారు. హైదరా బాద్ పాతబస్తీ పహాడీ షరీఫ్కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్

# దొంగనోట్లు చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్...





రూ.5,98,500 నకిలీ కరెన్సీ స్వాధీనం..మూడు కార్లు సీజ్

**మంచిర్యాల,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** లక్షెట్టిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ముఠా వద్ద నుండి మొత్తం రూ. 5,98,500విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకోగా,చలామణికి ఉపయోగించిన మూడు కార్లను సీజ్ చేశారు.కేసులో 12 మంది నిందితులను అరెస్ట్ చేయగా,ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.నిందితుల అరెస్ట్ వివరాలను మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ మీడియాకు వెల్లడించారు.పెట్రోల్ బంక్‌లో నకిలీ నోట్ల లావాదేవీ పిర్యాదుదారుడు సంబారి సత్యనారాయణ (ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఉద్యోగి)ఫిబ్రవరి 2వ తారీఖున ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలుపు కారు(టి ఎస్19 టీజీ 9158) పెట్రోల్ బంక్‌కు వచ్చి రూ.1,500విలువైన పెట్రోల్ నింపించుకుని రూ.500 విలువైన మూడు నోట్లు ఇచ్చి వెళ్లిపోయారు.బంక్ ఉద్యోగి వెంకటేట్టి మమత ఆనోట్లను పరిశీలించగా మూడు నోట్లకు ఒకే సీరియల్ నంబర్ 9ఎఫ్ వి 230854 ఉండటం గమనించారు.విషయం మేనేజర్ నయీమ్ కు తెలియజేయగా,సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వాహన నంబర్ సేకరించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ప్రత్యేక బృందం గాలింపు..ముఠా అరెస్ట్**

మంచిర్యాల డీసీపీ ఆదేశాల మేరకు,ఏసీపీ పర్యవేక్షణలో లక్షెట్టిపేట సీఐ డి.రమణమూర్తి ,ఎస్ఐ జి.సురేష్,దండేపల్లి ఎస్ఐ తహసీనుద్దీన్ తదితరులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు.దర్యాప్తులో ఎ-1నుండి ఎ-6 వరకు నిందితులు కాకినాడకు వెళ్లి అక్కడి ఎ-13, ఎ-14అనే వ్యక్తుల వద్ద నుండి సుమారు రూ.6 లక్షల నకిలీ కరెన్సీ తెచ్చి లక్షెట్టిపేట ప్రాంతంలో చలామణి చేయడానికి ప్రయత్నించినట్లు బయటపడింది. పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని ఎ-1నుండి ఎ-12వరకు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి మొత్తం రూ.5,98,500 నకిలీ నోట్లు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు**

ఎ-1కానుగంటి క్రాంతి (30),రియల్ ఎస్టేట్ వ్యాపారి, ఇటిక్యాల్,ఎ-2: గాడిగొప్పుల రవీందర్ (40),ఆటో డ్రైవర్,ఎ-3 తాండ్ర ప్రకాష్ (36),కూలీ,ఆర్కే-6 హట్స్ ఎ-4 కోన మధుకర్ (27),డ్రైవర్/వ్యవసాయం, వెంకట్రావుపేట,ఎ-5 సుంక సురేష్ కుమార్(39), వ్యాపారి, గోదావరిఖని.ఎ-6కమాని అనిల్ (40),వస్త్ర దుకాణం,సుల్తానాబాద్,ఎ-7బండారి సత్యనారాయణ (35),కిరాణా వ్యాపారి,రంగపేట. ఎ-8 ఐ.హెచ్.రామునాయక్,(30)బేకరీ వ్యాపారి, లక్షెట్టిపేట,ఎ-9 కందిమల్ల తిరుపతి,(50),రైతు, జెండా వెంకటపూర్,ఎ-10గొల్ల కుమారస్వామి ,(30) వ్యవసాయం,పెరికపల్లి ఎ-11.నగునూరి రాము,(40)పాల వ్యాపారం, లక్షెట్టిపేట,ఎ-12 దేవనబోయిన సంపత్ కుమార్, (34)రైతు తిమ్మయ్యపల్లి పరారీలో ఉన్న నిందితులు ఎ-13రాము(కాకినాడ),ఎ-14 రవి (కాకినాడ). పోలీస్ అధికారులకు ప్రశంసలు.. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన లక్షెట్టిపేట సీఐ డి.రమణమూర్తి, ఎస్ఐలు జి.సురేష్, తహసీనుద్దీన్,సిబ్బందిని మంచిర్యాల ఏసీపీ,డీసీపీ అభినందించారు.

# కేరళ కోసమే ఖమ్మం కూల్చివేతలు..

**హైదరాబాద్ :** వెయ్యి కోట్ల వేటకు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను సమిధలుగా మార్చుతున్నదా? కేరళ ఎన్నికలకు మూటల సర్దుబాటు కోసమే ఖమ్మంలో బుల్డోజర్లు కదంతొక్కాయా? ఇద్దరు మంత్రులు గీసిన స్కెచ్‌కు ముఖ్యనేత మద్దతు ఇచ్చారని, ఫలితంగానే వెలుగుమట్లలోని పేదల ఇండ్లు నేలమట్టమై, వారి జీవితాల్లో చీకట్లు అలుముకున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఖమ్మం పట్టణంలోనే అత్యంత విలువైనవిగా మారిన భూదాన్ భూములపై ఓ మంత్రి కుటుంబానికి చెందిన కన్‌స్ట్రక్షన్ కంపెనీ కన్నుపడిందని, మరో మంత్రికి చెందిన భూములు కూడా బినామీల పేరుతో సమీపంలోనే ఉన్నట్టు చెప్పుకొంటున్నారు. దీంతో పేదలను తరలిస్తే రూ.35 కోట్లు సర్దుతానని ఒక మంత్రి, ఖాళీచేసిన భూమిని తాను సూచించిన కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగిస్తామని హామీ ఇస్తే తక్షణమే రూ.100 కోట్లు సర్దుతానని మరో మంత్రి ముఖ్యనేతకు ఆఫర్ ఇచ్చినట్టు చర్చ జరుగుతున్నది. మొత్తంగా రూ.135 కోట్ల ఎరకు పడిపోయిన ముఖ్యనేత రాత్రికి రాత్రే పేదల ఇండ్లపైకి బుల్డోజర్లను పంపినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**ఇద్దరు మంత్రులు గీసిన స్కెచ్**

ఖమ్మం కొత్త కలెక్టరేట్ కట్టడం, నాగ్‌పూర్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో రఘునాథపాలెం మండలం వెలుగుమట్ల గ్రామ శివారులోని 147, 148, 149 సర్వే నంబర్లలో ఉన్న 60 ఎకరాల భూ మి ధరకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎకరం రూ.8 కోట్లు పలుకుతుందని అంచనా. ఆ ప్రాంతంలో కలెక్టరేట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంచేసిన సమయంలోనే ఒక మంత్రి తనతోపాటు తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో వెలుగుమట్లలో భూములు కొనుగోలు చేయించినట్టు తెలుస్తున్నది. ఆయన బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారని, అందుకే కలెక్టరేట్ ఎక్కడ కట్టబోతున్నారో ఆయనకు ముందుగానే తెలిసి, పెట్టుబడులు పెట్టించారని అంటున్నారు. దీంతో భూదాన్ భూములకు ఆనుకొని ఇరువైపులా సదరు మంత్రికి, ఆయన అనుచరులకు కలిపి 46 ఎకరాల భూమి ఉన్నట్టు చర్చ జరుగుతున్నది. భూదాన్ భూముల్లో పేదల ఇండ్లు, గుడిసెలు ఉండటంతో ఆయన భూములకు ఆశించిన ధర రావడం లేదని ఆందోళన చెందినట్టు తెలిసింది. మరోవైపు 60 ఎకరాల భూదాన్ భూములపై మరో మంత్రి కుటుంబానికి చెందిన కన్‌స్ట్రక్షన్ కంపెనీకి కన్నుపడ్డట్టు తెలిసింది. ఆ భూమిలో విల్లాలు కట్టి అమ్మితే రూపాయి పెట్టుబడికి రూ.100 లాభం వస్తుందని అంచనా వేసుకుంటున్నట్టు తెలిసింది. దీంతో ప్రభుత్వ భూమిలో ఉన్న గుడిసెలను తొలగించాలని మంత్రులు అనేకసార్లు ముఖ్యనేత దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. నిరుపేదలను ఖాళీ చేయించాలంటూ ఒక మంత్రి అనుచరులు కోర్టుల్లో కేసులు కూడా వేశారని చెప్తున్నారు.

**ముందుగా రాయబారాలు**

వాస్తవానికి వెలుగుమట్లలో నిరుపేదలు 15 ఏండ్ల నుంచి గుడిసెలు వేసుకొని, శక్తిమేర ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారు. అలాంటి వారిని వెళ్లగొట్టడం అంత సులువు కాదని




మంత్రులు తొలుత గ్రహించినట్టు తెలిసింది. బలప్రయోగం కంటే మంచితనంతోనే ఖాళీ చేయించాలని ప్రణాళికలు వేసినట్టు సమాచారం. ముందుగా వారి అనుచరులను పంపి గుడిసెలు ఖాళీ చేసిన వారికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు, రూ.5 లక్షల ఆర్థిక సహకారం అందిస్తామని, ప్రభుత్వంతో చర్చించి మరికొంత సాయం ఇప్పిస్తామని బేరసారాలు నడిపినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే 15 ఏండ్లుగా అక్కడే నివాసం ఉంటున్న కాలనీవాసులు తాము ఖాళీ చేయబోమంటూ తేల్చిచెప్పినట్టు సమాచారం.

**ఒక్క దెబ్బకు రూ.135 కోట్లు**

ఇటీవల కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు ముఖ్యనేతతోపాటు ఇతర నేతలను ఢిల్లీకి పిలిచి కేరళ ఎన్నికలకు మూటలు సర్దే బాధ్యతను అప్పగించినట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అందరికీ కలిపి రూ.1,000 కోట్ల భారం మోపారని, ఇందులో ఒక్కో మంత్రికి రూ.35 కోట్లు టార్గెట్ పెట్టారని కాంగ్రెస్ పార్టీలోనే చర్చ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ముఖ్యనేత ఇటీవల హైదరాబాద్‌లో సమావేశమై నిధుల సేకరణపై సహచర నేతలతో చర్చించినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఒక మంత్రి కల్పించుకొని తన వద్ద నగదు లేదని, భూములు ఉన్నా వాటికి విలువ లేదని నిట్టూర్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. భూదాన్ భూముల నుంచి గుడిసెలు తొలగిస్తే తన భూమికి ధర పలుకుతుందని, అలా చేస్తే రూ.35 కోట్లు సర్దడానికి తనకు అభ్యంతరం లేదని చెప్పినట్టు సమాచారం. ఇదే సమయంలో మరో మంత్రి స్పందిస్తూ.. భూదాన్ భూములను ఖాళీ చేయిస్తే 60 ఎకరాలు ఆధీనంలోకి వస్తాయని, దానిని తన కుటుంబానికి చెందిన ప్రైవేట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించాలని, సరే అంటే తక్షణమే రూ.100 కోట్లు సర్దుబాటు చేస్తానని ఆఫర్ ఇచ్చినట్టు తెలిసింది. ఇద్దరు మంత్రులు కలిపి రూ.135 కోట్లు ఇస్తామని చెప్పడంతో ముఖ్యనేత మరో ఆలోచన లేకుండా వారి ప్లాన్‌కు సరే అన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫలితంగానే రాత్రికి రాత్రే పేదల ఇండ్లపైకి బుల్డోజర్లు పంపినట్టు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

**1,000 కోట్ల కోసమే రేవంత్ అరాచకం**

గాంధీ కుటుంబానికి 1,000 కోట్ల రూపాయలు పంపుతానని ప్రామిస్ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి..అందుకోసం అరాచకపర్వానికి తెరలేపారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఇండ్లను కూల్చి, భూ ములు అమ్మకానికి పెట్టి నగదు సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇండ్లు కూల్చివేయడంతో శిథిలమై గాజాను తలపిస్తున్న డ్రోన్ చిత్రాన్ని శుక్రవారం ఎక్స్‌లో పోస్టు చేసి కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గాలను కండ్లకు కట్టారు. పేదల ఇండ్లు నేలమట్టం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి..హైదరాబాద్‌లో రెండో ప్యాలెస్ కట్టుకుంటున్నారని దుయ్యబట్టారు. ఓవైపు బడుగుజీవుల నివాసాలను పెకిలించి వేస్తూ.. మరో వైపు తన కోట గోడలకు తొమ్మిది కోట్లు ఖర్చుచేస్తున్నారని మండిపడ్డారు. 'ఆయన బాటలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మూడో ఇల్లు కట్టుకుంటున్నడు.. మరో కీలక మంత్రి పొంగులేటి పదో కంపెనీ పెట్టి కోట్లకొద్దీ కమీషన్లు దండుకుం టున్నడు..ఇది ప్రభుత్వం కాదు..ఫక్తు రియల్ ఎస్టేట్ కంపెనీ..వీళ్లు పక్కా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు' అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం, మంత్రులు విలాసవంతమైన జీవితాలు గడుపుతూ పేదల బతుకులను రోడ్డుపాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# కోరుట్లలో అగ్ని ప్రమాదంలో ఇళ్లు దగ్ధం.. రూ.ఆరు లక్షల ఆస్తి నష్టం

**కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని హాజీపురా కాలనీకి చెందిన రజియోద్దీన్ అనే వ్యక్తి ఇంటిలో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో సుమారు రూ.ఆరు లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది. బాధిత కుటుంబసభ్యులు, మెట్పల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కృష్ణకాంత్ కథనం ప్రకారం.. కోరుట్ల పట్టణంలోని హాజీపురా కాలనీకి చెందిన రజియోద్దీన్ ఇంటిలో ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన కుటుంబసభ్యులు ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలు ఉదృతంగా వ్యాప్తించి కిచెన్, బెడ్ రూమ్ లోని బట్టలు, మంచాలు, కిటీకీలు, దర్వాజలు, ఫ్రిజ్లు, ఏసీలు, ఇతర విలువైన సామగ్రి కాలిబూడిదయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసేలోపు ఇంటిలోని సామగ్రి కాలిపోయినట్లు రజియోద్దీన్ వాపోయాడు. సుమారు రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం కలిగిందని తెలిపాడు. మెట్పల్లి అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు, ఆస్తి అంచనా వివరాలను నమోదు చేసుకున్నట్లు ఫైర్ ఆఫీసర్ కృష్ణహరి తెలిపారు.



## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**సిద్దిపేట :** జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో పలు అంశాల గురించి పశువుల డాక్టర్ల తో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారుఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు.కేంద్ర ప్రభుత్వం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మాంసం ఉత్పత్తి పెంచడమే కాకుండా తద్వారా ఉపాధి కోసం ఎదురుచూసే వారికి ఆదాయం పెంపొందించేందుకు రైతులకు గుర్తించాలని తెలిపారు. జిల్లాలో పశు సంపద ను ప్రతి రైతును కలిసి పశు వులకు ఎన్ డి ఎల్ ఎం యాప్ లో ఆధార్ సీడింగ్ ప్రక్రియ రోజు వారిగా ఒక పూర్తి చెయ్యాలని తెలిపారు. 8వ విడత ఎఫ్ఎండి వాక్సినేషన్ మార్చి 2026 లో పూర్తి చెయ్యాలని తెలిపారు.పశు ఔషద విక్రయ కేంద్రాల ఏర్పాటు, పిఎఫ్ఎంఎస్ ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ రెమ్యూనరేషన్ పబ్లిసిటీ ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్, ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వేస్ స్కీం, నేషనల్ ఆర్టిఫిషియల్ ఇన్ సేమినేషన్ ప్రోగ్రాం మరియు సెక్స్ స్టోరేజ్ సిమెంట్ ప్రోగ్రామ్స్ లను సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.పశు వైద్యశాలలో డాక్టర్లు రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని పశువులకు మంచి వైద్యం, వ్యాక్సిన్లు వెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్వామిజి అనుమతితోనే ఆశ్రమం తరలింపు ఎంపి చామాల

**గాంధీ భవన్ :** హరీష్ రావుకు,బీజేపీ చీఫ్ రామచందర్ రావుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో 150 కోట్ల విలువైన కోకా పెట్ భూములు కేవలం ఒక్క రూపాయికే శారదా పీఠానికి భములు ఇచ్చారు. ప్రాధాన్యత కూడిన ప్రాంతాల్లో నచ్చిన వారికోసం భూములను పేలాల లాగ నాయకులు పంచారు. శారదా పీఠం భూమిని వాళ్ళ అనుమతి తో శంషాబాద్ తరలిస్తున్నారు. శారద పీఠం ఉన్న ఏరియాలో మంజీరా నీళ్ల తో ప్రజలకు మంచినీళ్లు అందించడానికి వాటర్ వర్క్స్ జరుగుతున్నవి. కోర్ అర్బన్ ఏరియాలో మెట్రో, మూసి ని అభివృద్ధి చేయడం ప్రజల కోసమే అని అన్నారు. ఎక్కడ అభివృద్ధి జరగొద్దని హరీష్ రావు కేటిఆర్ లు అడ్డు పడుతున్నారు. బావ, బామ్మర్ది హరీష్ రావు, కేటిఆర్ పొజిషన్ ఏందో తెలియదు. మేము అపొజిషన్ అంటున్నారు. మా ప్రభుత్వానికి కూడా భక్తి ,శ్రద్ధలు ఉన్నాయి. వేములవాడ, సమ్మక్క సారక్క దేవాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. రాష్ట్రంలో మంచి జరిగితే మళ్ళీ కాంగ్రెస్ కు పట్టం కడతారని హరీష్ రావు, కేటిఆర్ విష బీజాలు వేస్తున్నారని అన్నారు. మీలాగ కమిషన్ల కోసం కాళేశ్వరం కట్టలేదు. గుజరాత్ లో మోడీ సబర్మతి ని అభివృద్ధి చేసినట్లు తెలంగాణ లో మూసి అభివృద్ధి చేయొద్దా? సబర్మతి కి,మూసి కి సంబంధం లేదు అని రామచందర్ రావు అంటుండు. మూసి కి సబర్మతి కి ఎందుకు సంబంధం లేదని అన్నారు. గాంధీ నగర్ లో ఉన్న నది ఒడ్డున ఎన్ని ఇండ్లు తీశారు. మీరు అక్రమంగా తొలగించి వచ్చు కానీ ఇక్కడ చేయకూడదా? బీఆర్ఎస్ మాట్లాడిన గంట తర్వాత బీజేపీ మాట్లాడుతుంది. డిల్లికి పోయి ఒక మాట గల్లీ లో ఒక మాట మాట్లాడితే ఎట్లా అని అయన ప్రశ్నించారు.

## భారీ మోసం కేసులో నిందితురాలు అరెస్టు

**మేడ్చల్ :** ఉప్పల్ పిఎస్ పరిధి రామంతాపూర్ చర్చి కాలనీకి చెందిన మరియమ్మ(50), అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని డబుల్ బెడ్ రూమ్స్, ప్రభుత్వ ప్లాట్లు, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని ఆశచూపి భారీ మోసం చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసారు. డబుల్ బెడ్ రూమ్స్, ప్రభుత్వ ప్లాట్లు, ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తానని మరియమ్మ మాయమాటలు చెప్తూ సుమారు 80మంది వద్ద కోటి ఎనభై లక్షల రూపాయలు వసూలు చేసింది. రామంతాపూర్ చర్చి కాలనీ లో ఉంటున్న మరియమ్మ సమీపంలో ఉన్న చర్చికి వస్తూ వెళ్తూ ఉండేది. 2023 నుండి 2024 వరకు రోజు చర్చికి వస్తున్న మహిళలను టార్గెట్ గా చేసుకొని నా బంధువు కలెక్టర్ అని చెప్తూ, డబుల్ బెడ్ ఇండ్లు, ప్రభుత్వ ప్లాట్లు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని సుమారు 80మంది వద్ద 1.8కోట్ల రూపాయలు కాజేసింది. ఫోన్ పే, క్యాష్ రూపంలో, ఆన్లైన్ రూపంలో డబ్బులు తీసుకుంది మరియమ్మ బాధితులకు ఏదో సాకు చూపుతూ కాలాన్ని గడిపేయడంతో మరియమ్మ మోసాన్ని బాధితులు గుర్తించారు. మరియమ్మ మాయమాటలతో మోసపోయామని బాధితులు ఉప్పల్ పోలీసులను ఆశ్రయించారు. మరియమ్మను ఉప్పల్ పోలీసులు అదుపులో తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నలందా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ 45 ఏళ్ల వైభవోత్సవ వేడుకలు

**హైదరాబాద్:** నలందా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ తమ 45వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంది. నాలుగు దశాబ్దాలకుపైగా విద్యా ప్రావీణ్యం, క్రమశిక్షణ మరియు సమగ్ర విద్యార్థి అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తూ వస్తున్న ఈ సంస్థ, తన విశిష్ట ప్రయాణాన్ని గర్వంగా ఆచరించింది.1980లో మంతెన సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో స్థాపించబడిన నాలందా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, శాశ్వత గుర్తింపుతో తన విద్యా సేవలను ప్రారంభించింది. విలువల ఆధారిత విద్యను లక్ష్యంగా చేసుకొని ప్రారంభమైన ఈ సంస్థ, నేడు సమాజానికి బాధ్యతాయుతమైన, ప్రతిభావంతులైన పౌరులను తీర్చిదిద్దే ప్రముఖ విద్యాసంస్థగా ఎదిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా భారత విదేశాంగ సేవల మాజీ అధికారి మరియు ప్రముఖ దౌత్యవేత్త దీపక్ వోహ్రా, , ఐక్యరాజ్యసమితితో అనుబంధం కలిగిన గ్లోబల్ వ్యూహకర్త మరియు దౌత్య నాయకురాలు సునీత వర్మ,, భారత సైన్యానికి చెందిన మేజర్ రామ్ విచ్చేసి విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ శ్రీనివాస రాజా మంతెన గామరియు డైరెక్టర్ సూర్య మంతెన నాయకత్వం వహించారు. వారు సంస్థ యొక్క లక్ష్యం అయిన సమగ్ర వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు మరియు ప్రపంచ స్థాయి దృష్టితో విద్యార్థులను తీర్చిదిద్దే కట్టుబాటును పునరుద్ఘాటించారు.విద్యా జ్యోతి ప్రదీపంతో కార్యక్రమం ప్రారంభమై, 45 ఏళ్ల జ్ఞానయాత్రకు ప్రతీకగా నిలిచింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు క్రమశిక్షణను ప్రతిబింబించాయి.ముఖ్య అతిథులు తమ ప్రసంగాల్లో నాలందా యొక్క విశిష్ట ప్రయాణాన్ని ప్రశంసిస్తూ, నైతిక నాయకత్వం, అంతర్జాతీయ అవగాహన మరియు నాణ్యమైన విద్య ద్వారా దేశ నిర్మాణం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నలందా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, సృజనాత్మకత, విలువల ఆధారిత విద్య మరియు భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే శిక్షణతో ముందుకు సాగాలని సంకల్పించింది.

## 200 ఎకరాల సాగు ప్రశ్నార్థకం



**గంగాధర :** కాంగ్రెస్ పాలనలో ఎవుసం ఆగం అవుతున్నది. గంగాధర మండలంలో సాగు ప్రశ్నార్థకంగా మారుతున్నది. బీఆర్ఎస్ హయాంలో సీజన్‌కు ముందే కాలువలకు మరమ్మతులు చేయించి సకాలంలో నీటిని విడుదల చేసి నీరందించగా, రెండేండ్లుగా పరిస్థితి తారుమారైంది. గంగాధర మండలం మల్లాపూర్, గోపాల్‌రావుపల్లి గ్రామాల్లో ఏటా యాసంగిలో 200 ఎకరాలకు పైనే రైతులు వరి వేస్తుంటారు. కేసీఆర్ పాలనలో నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి క్రమం తప్పకుండా నీటిని విడుదల చేయడంతో ఏరందీ లేకుండా సేద్యం చేసుకున్నారు. నారాయణపూర్ నుంచి కొడిమ్యాల మండలం మైసమ్మ చెరువుకు నీటిని విడుదల చేసి, మళ్లీ అక్కడి నుంచి వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్ చెరువుకు వెళ్లే గ్రావిటీ కెనాల్‌కు ఏర్పాటు చేసిన డీ4 కెనాల్ ద్వారా మల్లాపూర్, గోపాల్‌రావుపల్లిలో చెరువులు, కుంటలు నింపి, నీరందించేవారు. కానీ, రెండేండ్లుగా సక్రమంగా నీరు విడుదల చేయకపోవడం, కెనాల్‌లో పూడికతీయకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయి. మరో నాలుగు రోజుల్లో పంటలకు నీరందకుంటే పూర్తిగా ఎండిపోయి పెట్టుబడి సైతం చేతికి రాని పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# అరోరా ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి..

విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీకర్ వినయ్ కుమార్ డిమాండ్.



**కామారెడ్డి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్తిమీర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ...ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములపై నిర్మించబడిన అరోరా ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ భవనం ప్రస్తుతం నిరుపయోగంగా ఉండటంతో అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆ భవనంలో హాస్టల్ సదుపాయాలు ప్రారంభించి విద్యార్థులకు అండగా నిలవాలని విద్యార్థి సేన తరఫున కోరుతున్నట్లు తెలిపారు ప్రస్తుతం ఉన్న బీసీ,ఎస్సీహాస్టల్ ఇందిరానగర్ బొందలగడ్డ పక్కన ఉండి,కళాశాల నుండి దాదాపు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది.ప్రతిరోజూ విద్యార్థులు ఆరు కిలోమీటర్లు నడుచుకుంటూ కాలేజీకి రావడం ఎంతో ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. విద్యార్థుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే అరోరా ఇంజనీరింగ్ కళాశాల భవనంలో హాస్టల్ ప్రారంభించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ,స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చొరవ చూపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు రాహుల్, సురేష్, అంజి ,శ్రీకాంత్, వంశీ,తదితరులు పాల్గొన్నారు

# పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రామగుండం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం..

**రామగుండం,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** స్థానిక పీఎం శ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ తన పరిశోధన ఫలితం'రామన్ ఎఫెక్ట్'ను ప్రపంచానికి వెల్లడించిన ఫిబ్రవరి28వ తేదీని పురస్కరించుకొని ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.శారద అధ్యక్షతన జరిగిన ఈవేడుకల్లో సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.





**శాస్త్రీయ దృక్పథంపై అవగాహన..**

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ..విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని కోరారు. సమాజ అవసరాలే నూతన ఆవిష్కరణలకు మార్గం చూపుతాయని,నిరంతరం ప్రశ్నలు వేస్తూ కొత్త విషయాలను నేర్చుకోవాలని విద్యార్థులకు హితబోధ చేశారు. ప్రతి విద్యార్థి ఒక చిన్న శాస్త్రవేత్తలా ఆలోచించి దేశ పురోగతికి తోడ్పడాలని ఆమె ఆకాంక్షించారు.

**ఆకట్టుకున్న ప్రయోగాలు..**

సైన్స్ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఎగ్జిబిట్లు అందరినీ ఆకట్టుకున్నాయి.నిత్యజీవితంలో ఉపయోగపడే భౌతిక,రసాయన మరియు జీవశాస్త్ర అంశాలపై విద్యార్థులు అద్భుతమైన నమూనాలను ప్రదర్శించారు.విద్యార్థులు తాము చేసిన ప్రయోగాల వెనుక ఉన్న సూత్రాలను అతి థులకు మరియు తోటి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.



**విజేతలకు బహుమతుల ప్రధానం..**

సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు,ఇతర తరగతుల వారికి వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ప్రసాద్,అంతయ్య,రవళి, సుధారాణి ,ఇతర ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్య కేసులో ఐదుగురు సభ్యుల ముఠా అరెస్టు,3 సెల్ ఫోన్లు,2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి28 (సూర్యరేఖ)** మంగళహాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరాంఘర్ కాలనీలో జరిగిన రిషబ్ అగర్వాల్ ఉర్ఫాఫ్ సన్నీ అగర్వాల్ హత్య కేసులో గోల్కొండ జోన్ డిసిపి జి.చంద్రమోహన్ పర్యవేక్షణలో కుల్సుంపురా ఏసిపి,మంగళహాట్ ఎస్హెచ్ఓ ఎస్.రాఘవేంద్ర,డిఐ మహేందర్,లు పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో కేసు వివరాలు వివరిస్తూ..కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి,వారి నుంచి 3 సెల్ ఫోన్లు,2 యాక్టివా ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.అరెస్టయిన నిందితులు జుమెరాత్ బజార్ కు చెందినమున్నా సింగ్, టక్కర్వాడి,మంగళహాట్ కు లడ్డుసింగ్ ఏలడ్డు, టోలిచౌకి చెందిన మద్దూర్ ప్రణయ్ కుమార్, అదే ప్రాంతానికి చెందిన తిప్పని ఉద య్ కిరణ్ ఏఉదయ్,కుశంగల్ ఓంప్రకాష్,లు పరారీలో ఉన్న నిందితులు అమినేష్ సింగ్,కునాల్ సింగ్,మాము పేర్కొన్నారు.పోలీసుల కథనం ప్రకారం..ప్రధాన నిందితుడు మున్నా సింగ్ తన స్నేహితుడు లడ్డు సింగ్ ద్వారా మృతుడు రిషబ్ అగర్వాల్ను పరిచయం చేసుకున్నాడని,చర్చల సమయంలో రిషబ్ తాను చర్లపల్లి జైలులో తన ప్రత్యర్థి ముఠా సభ్యుడితో కలిసి ఉన్నట్లు చెప్పాడన్నారు.దీంతో రిషబ్ ఆముఠాతో చేతులు కలిపాడనే అనుమానం మున్నా సింగ్కు కలిగిందని తెలిపారు.ఈ క్రమంలో రిషబ్ను ఒక షెడ్డుకు పిలిపించి మున్నా సింగ్ ఇతర నిందితులు విచక్షణారహితంగా కొట్టారని, అనంతరం ఆరాంఘర్ వద్దకు తరలించి అక్కడ మిగిలిన నిందితులతో కలిసి కాళ్లతో,చేతులతో మొండి వస్తువులతో తీవ్రంగా దాడి చేయాగా తీవ్ర అంతర్గత గాయాల కారణంగా రిషబ్ అగర్వాల్ అక్కడికక్కడే మృతి చెందాడని,మృతదేహాన్ని సమీపంలో పడేసి నిందితులు పరారయ్యారని పేర్కొన్నారు.మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు



నమోదు చేసిన పోలీసులు,సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు.2026 ఫిబ్రవరి 27న విశ్వసనీయ సమాచారం మేరకు మంగళహాట్ పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్టు చేసి విచారించగా, వారు తమ నేరాన్ని ఒప్పుకున్నారని, నిందితులను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సమావేశంలో కేసును చేధించిన ఎస్ఐ టి.వినోద్,వారి సిబ్బంది ఈ ఆపరేషన్లో పాల్గొన్నారు.

# సాగర్ గ్రామర్ హైస్కూల్ లో సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించిన

మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ లో సాగర్ గ్రామర్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ లో మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.శనివారం జరిగిన సాగర్ గ్రామర్ హైస్కూల్ సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను గురించి వారినీ ఉన్నత సాయికి తీసుకెళ్లడం,ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమని ప్రశంసించారు.విద్యార్థులు పుస్తకాలు చదివిన







విజ్ఞానాన్ని ప్రాజెక్టు రూపంలో చూపడం చిన్న విషయం కాదని ,ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల ఆలోచన శక్తి పరిశీలన సామర్థ్యం, సృజనాత్మకత స్పష్టంగా కనిపించిందని అన్నారు, ఇవి మనదేశ భవిష్యత్తుకు మంచి సాకేతాలు ఇస్తాయని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో సాగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ బట్కిరి దన్ సాగర్, స్వప్న, ప్రభాకర్ రెడ్డి,శివరాత్రి యాదగిరి,డానియల్, నాగరాజు ,విజయేందర్ రెడ్డి,షేక్ మదర్ తో పాటు వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్,రెస్పాండెంట్లు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష గ్రాంట్లు-పీఎం శ్రీ నిధులు మార్చి మొదటి వారంలోగా ఖర్చు చేయాలి..





**కామారెడ్డి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** సమగ్ర శిక్ష గ్రాంట్లు పీఎం శ్రీనిధుల పథకం కింద మంజూరైన నిధులను మార్చి నెల మొదటి వారంలోగా పూర్తిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంఈఓలను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ మండల విద్య అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోని అన్ని పీఎం శ్రీ పథకం కింద పాఠశాలల్లో సివిల్ వర్క్ తో పాటు ఇతర ఇంటర్వెన్షన్ల వారీగా కేటాయించిన నిధులను వచ్చే నెల మొదటి వారంలోగా పూర్తిగా ఖర్చు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మార్చి మొదటి వారంలో నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి,సివిల్ పనులు పూర్తి చేసి,సంబంధిత బిల్లులను ట్రెజరీలో సమర్పించాలని ఆదేశించారు. అవసరమైతే ట్రెజరీ అధికారులతో సంప్రదించి, పూర్తయిన పనులకు సంబంధించిన నిధులు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని,నిర్దేశిత గడువులోగా మొత్తం పనులు పూర్తి చేసి నిధులు వినియోగించాలని ఎంఈఓలకు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల వారీగా పనుల పురోగతిని ఎంఈఓలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు,టీఎస్డబ్ల్యూఐ ఇంజినీర్ సంతోష్,ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం..



**నిజాంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం తహసిల్దార్ శ్రీనివాస్,ఎస్ఐ రాజేష్,ల ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పౌర హక్కుల బాధ్యతలు నిర్వహించాలని ఎస్సిఎస్టి, అట్రాసిటీ,మూడ నమ్మకాలు,దేవదాసి వ్యవస్థ, బాణామతి లాంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ ఇలాంటి వాటిని ప్రోత్సహించే వారి పేర్లను అధికారులకు తెలయజేయాలన్నారు.అలాగే రోడ్డు భద్రత మరియు ప్రమాదాల నివారణపై గ్రామస్థులకు ఎస్ఐ రాజేష్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్, ఉపసర్పంచ్ అనిల్,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి ఆరీఫ్ హుస్సేన్,వార్డు మెంబెర్స్ సయ్యద్, రాములు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సత్కారం..

మీడియా క్లబ్ ఐక్యత అభినందనీయంసేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు..





**ఉప్పల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)**ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా)నూతన కమిటీ సభ్యులను తెలంగాణ జాగృతి మేడ్చల్మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి శనివారం శాలువాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమం తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్,చైర్పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్టు,నూతన అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఐక్యంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కమిటీ సమన్వయంతో పనిచేసి మీడియా ప్రతిష్ఠను పెంచాలని సూచించారు.క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సమితి నాయకులు రాకేష్ గైకొడ్, ఆర్. సాకూర్, హర్ష ఆస్థాన,ఆంజనేయులు,జె.సైదులు మరియు ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడమే సైన్స్ ఫెయిర్..

బ్రిలియంట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి28( సూర్యరేఖ)** ంసైన్స్ డే (విజ్ఞానశా స్త్ర)దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా దండపెల్లి మండలం,మేదరి పేట బ్రిలియంట్ పాఠశాలలో విజ్ఞానశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు. బ్రిలియంట్ పాఠశాలలో ని విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని ఉపయోగించి కొత్త కొత్త పరికరాలను వస్తువులను స్వతహాగా తయారుచేసి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో ఆవస్తువుల పనితీరును వివరిస్తూ చూపరులను ఆకట్టుకు న్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేష్ మాట్లాడు తూ...ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో ఏర్పాటు చేయడం వల్ల పిల్లలలో దాగి ఉన్న




సృజనాత్మకతను అందరికీ తెలిసేలా పిల్లల భవిష్యత్తులో దాగి ఉన్న ఉత్సాహాన్ని ఉపాధ్యా యులు తల్లిదండ్రులు తెలుసుకునేలా ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఇంచార్జ్ తులసి రామ్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మా పాఠశాలలో విద్యార్థుల ఉత్సాహ ం మరి సృజనాత్మ కథను తెలుసుకోవడం కోసం ఇలాంటి




కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థుల ఉత్సాహమే తల్లిదండ్రులను ఆకట్టుకునేలా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యా యుని, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక ఉపాధ్యాయుల హక్కులపై గొడ్డలి పెట్టు..

**రామగుండం,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** ఇటీవల ఆకునూరి మురళి అధ్యక్షతన తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన "తెలంగాణ విద్యా విధానం 2026"నివేదికపై తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మందుల లక్ష్మీనారాయణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నివేదిక ఉపాధ్యాయుల హక్కులను కాలరాసే విధంగా ఉందని ఆయన విమర్శించా రు.

**నివేదికలోని సానుకూల అంశాలు..**

నివేదికలో పేర్కొన్న విధంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 18 శాతం నిధులు కేటాయిం చడం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేయడం మరియు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం వంటి సిఫార్సులను తాము స్వాగతిస్తు న్నామని ఆయన తెలిపారు. అయితే,తన పరిధిలో లేనటువంటి ఉపాధ్యాయుల జీతభత్యాల అంశంపై ఆకునూరి మురళి చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయ మని పేర్కొన్నారు.

**విద్యా వ్యవస్థ నిర్వీర్యం..**

ప్రభుత్వాలు మారినప్పుడల్లా పాఠశాలలను ప్రయో గశాలలుగా మారుస్తూ..సక్సెస్,మోడల్, గురుకు లాలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి రకరకాల పేర్లతో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉనికిలో ఉన్న పాఠశాలలను బలోపేతం చేయకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని వివరించారు.

**ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి..**

ప్రభుత్వ ఉద్యోగుల జీతాలతో పోల్చకుండా ఉపాధ్యాయులకు అధిక జీతాలు చెల్లించాలని గతంలో "కొఠారి కమిషన్" చేసిన సిఫార్సులను ఆకునూరి మురళి మరిచిపోయినట్లున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఈ కమిషన్ నివేదికపై



ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి,సరైన నిర్ణయం తీసుకోవాలని లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.

# 115సి రూట్ బస్సును ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు

**ఉప్పల్,ఫిబ్రవరి28 (సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. రామంతపూర్ డివిజన్లో శనివారం కొత్తగా ప్రవేశపెట్టిన115సి రూట్ బస్సును రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు ప్రారంభించారు. కాచిగూడ డిపోకు చెందిన 115సి బస్సు కోటి నుండి రామంతపూర్ జనప్రియ అపార్ట్మెంట్స్ వరకు, రామంతపూర్ బోడ్రాయి మార్గంగా నడవనుం ది. ఈ రూటులో ప్రతిరోజూ10 ట్రిప్పులు నిర్వహిం చబడతాయని ఆమె తెలిపారు. ఈ సేవల ద్వారా విద్యార్థులు,ఉద్యోగులు, మహిళలు మరియు వృద్ధులకు ప్రయాణ సౌకర్యం మరింత సులభ



తరం అవుతుందని పేర్కొన్నారు. ప్రజల విజ్ఞప్తిని వెంటనే స్వీకరించి ఈ రూటును అనుమ తించిన కాచిగూడ డిపో మేనేజర్ సి. హెచ్. వెంకటేశ్వరరావు,అసిస్టెంట్ డిపో మేనేజర్ పావని లకు బండారు శ్రీవాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్



నాయకులు బుర్ర రాజేశ్వర్,వేముల తిరుపతయ్య, వీణ,ముస్తాక్, సురేష్, మురళి, సత్యనారా యణ,గుండె బిక్షపతి తదితరులు ,కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేశారు. రామంతపూర్ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని బండారు శ్రీవాణి వెంకట్రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసిన





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల కొరకు సిద్ధమైన విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శనివారం నాచారం డివిజన్లోని ప్రభుత్వ ప్రైవేటు స్కూల్లో విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పిల్లలంతా బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు,పాఠశాల గురువులకు మన ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేస్తున్న సాయి జన్ శేఖర్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో పిల్లలు బాగా చదివి ఎంబీబీఎస్ ర్యాంక్ కనుక సాధిస్తే స్పష్టంగా ఐదు సంవత్సరాలు చదివిపిస్తానని ఇప్పటికే సుమారు రెండు వందల మందికి ఫీజులు చెల్లిస్తు న్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## చల్మెడ ప్రాథమికపాఠశాలలో స్వయంపాలన దినోత్సవం..



**నిజాంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠశాల విధులను నిర్వహించారు. వీరిలో డీఈవోగా దీక్షిత్,ఎంఈఓగా ప్రణవి ,ప్రధానోపా ధ్యాయులుగా వర్షిత్,పిఈటిగా వికాస్ మహిళా ఉపాధ్యాయులుగా చైత్ర,ప్రత్యూష ,ప్రణవి,శ్రీవర్షిని,ఇందు,కీర్తన,అవంతిక ఉపాధ్యాయులుగా రేవంత్,ప్రణీత్,జతిన్,అయాన్ అటెండర్ గా ప్రణయ్ తమ విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయ బృందంలో మోహన్, మమత,నవీన్ రత్నాకర్, జ్యోతిలక్ష్మి,శ్రీలత,మమత తదితరులు పాల్గొని ఉపాధ్యాయులైన విద్యార్థు లను అభినందించి బహుమతులు అందజేశారు.

## ఘనంగా తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు..



**నిజాంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ ఆవరణలో శనివారం తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్,ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకు న్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ఆపెద్దమ్మ తల్లిని వేడుకుం టూ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అవరోదించాలని ఆకాంక్షించారు. మరోసారి నిజాంపేట మండల గ్రామ ప్రజల తరఫున జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రశాంత్ ,గ్రామస్తులు చల్మేటి శివప్రసాద్,కిషోర్ గౌడ్, మల్లేశం,గరుగుల సుధాకర్, తిరుపతి, నవీన్,మహేష్,ప్రశాంత్,స్వామి,అరవింద్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురం నిర్మాణానికి భూమి పూజ చేసిన శ్రీ హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి..



**నాంపల్లి, హైదరాబాద్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)**కార్వాన్ సబ్జిమండి ప్రాంతం లోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీగంగా పరమేశ్వరి పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయం,గంగా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో రాజగోపుర నిర్మాణం కోసమై భూమి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీశ్రీశ్రీ హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి హాజరై వారి కారకమలములచే రాజగోపురం నిర్మాణానికి శనివారం శాస్రోక్తంగా భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఆనందిసి వేణు బాబు,ఉపాధ్యక్షులు నాసా నర్సింగ్ రావు ,కేశవులు ,ఆలయ కమిటీ అధ్యక్షులు గుర్రం శివశంకర్,కట్ట శివరాజు, కోశాధికారి తత్తరి హేమంత్,గంగపుత్ర సంఘపదాధికారులు,కుల భాంధ వులు గోపుర నిర్మాణ కమిటీ పదాధికారులు,భారీ సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెయింట్ మేరీస్ పాఠశాలలో సైన్స్ ప్రదర్శన

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 28(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సెంట్ మేరీ స్కూల్ లో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి



మున్సిపాలిటీ చైర్పర్సన్ దావ స్వాతి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు రూపొంది ంచిన శాస్త్రీయ నమూనాలను పరిశీలించారు. పర్యావరణ సంరక్షణ, సాంకేతిక అభివృద్ధి,ఆరోగ్య పరిరక్షణ వంటి విభిన్న అంశాలపై విద్యార్థు లు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. తమ ఆలోచనలను స్పష్టంగా వివరిస్తూ విద్యార్థులు ప్రతిభ చాటారు. హాజరైన కౌన్సిలర్లు విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడు తూ...చిన్న వయసులోనే విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించడం వల్ల ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్ర మాల ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తోందని ప్రశంసించారు .కార్యక్రమంలో ఎంఈఓ పోచయ్య, ఫాదర్ జాక్, ప్రధానో పాధ్యాయురాలు జిమ్సీ కొరియన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రు లు పాల్గొన్నారు.












# టాలీవుడ్‌కి డ్రై మంత్‌గా ఫిబ్రవరి.. 10 రిలీజ్‌లు, క్లీన్ హిట్ ఒక్కటీ లేదు!

సంక్రాంతి సీజన్‌లో కళకళలాడిన టాలీవుడ్ బాక్సాఫీస్‌కు ఫిబ్రవరి నెల మాత్రం తీవ్ర నిరాశ మిగిల్చింది. మొత్తం పది సినిమాలు థియేటర్లలోకి వచ్చినప్పటికీ, కమర్షియల్‌గా భారీ లాభాలు తెచ్చిపెట్టిన క్లీన్ హిట్ ఒక్కటి కూడా లేకపోవడం ట్రేడ్ వర్గాలను కలవరపెడుతోంది. ఈ నెలలో రిలీజైన సినిమాల్లో సంతోష్ శోభన్ నటించిన కపుల్ ఫ్రెండ్లీ మాత్రమే ఓ మోస్తరు ఫలితాన్ని సాధించింది. సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినప్పటికీ, ఆ స్థాయిలో భారీ కలెక్షన్స్ రాలేదు. అయినా పెట్టుబడికి తగ్గ రికవరీ సాధించడంతో కమర్షియల్‌గా "సేఫ్ జోన్"లో నిలిచిందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే భారీ అంచనాలతో వచ్చిన గుణశేఖర్ తెరకెక్కించిన యూరోఫియా, అలాగే విశ్వక్ సేన్ ఫంకీ చిత్రాలు ప్రేక్షకులను మెప్పించలేక బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. కంటెంట్ పరంగా బలహీనతలు ఈ సినిమాలకు పెద్ద మైనస్ అయ్యాయి. ఇక వరుస సినిమాలతో బిజీగా ఉన్న సుహాస్‌కి హే బల్వంత్ నిరాశే మిగిల్చింది. యావరేజ్ టాక్ కూడా రాకపోవడంతో ఈ సినిమా కూడా ఫెయిల్యూర్ జాబితాలో చేరింది. సరైన కమర్షియల్ సక్సెస్ ఇంకా సుహాస్‌కు అందని ద్రాక్ష పండుగానే మిగిలిపోయిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇక మిగతా కొన్ని సినిమాలు ప్రేక్షకులకు రిజిస్టర్ కూడా కాలేదు.. శివ కందుకూరి 'నవాబ్ కేఫ్', సాయి సింహాద్రి 'సన్ ఆఫ్', అలాగే 'సీతా పయనం', 'విత్ లవ్', 'శ్రీ చిదంబరం గారు' లాంటి సినిమాలు కనీస బజ్ లేకుండా రిలీజ్ అయ్యి, అంతే సైలెంట్ గా మొదటి వీకెండ్‌కే థియేటర్ల నుంచి సైలెంట్‌గా తప్పుకున్నాయి. నెలాఖరులో ఫిబ్రవరి 27న రిలీజైన ఫ్రీ విష్ణు విన్యాసం పైనే ఇప్పుడు ఇండస్ట్రీ ఆశలు పెట్టుకుంది. శ్రీవిష్ణు మార్క్ కామెడీ వర్కౌట్ అవుతుందని భావించినప్పటికీ, ఫస్ట్ డే మిక్స్డ్ టాక్ వచ్చింది. మొదటి రోజు కలెక్షన్స్ ఓ మోస్తరుగా ఉన్నా, అసలు ఫలితం మాత్రం వీకెండ్ వసూళ్లపైనే ఆధారపడి ఉంది. అయితే ఏపీ, తెలంగాణ ప్రేక్షకుల పల్స్ పూర్తిగా మారిపోయిందని ఈ నెల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. సంక్రాంతి లాంటి పెద్ద సీజన్ తర్వాత వచ్చిన రెగ్యులర్ సినిమాల కోసం థియేటర్లకు రావడంలో ప్రేక్షకులు ఆసక్తి చూపడం లేదు. "ఓటీటీలో చూసుకుందాం" అన్న మైండ్‌సెట్ బలపడుతోంది. థియేటర్లలో కలెక్షన్స్ తగ్గిపోవడంతో నైజాం, ఆంధ్రా ప్రాంతాల్లో ఎగ్జిబిటర్లు కూడా నష్టాలు చవిచూశారు. అందుకే వాలెంటైన్స్ వీక్‌లో రామ్ చరణ్ నటించిన ఆరెంజ్, అలాగే ఏ మాయ చేశావే వంటి రీ-రిలీజ్ చిత్రాలపై ఆధారపడాల్సి వచ్చింది. మొత్తానికి, పది సినిమాలు రిలీజ్ అయినా టాలీవుడ్‌కు ఫిబ్రవరి పూర్తిగా డ్రై మంత్‌గా మిగిలిపోయింది. ఇప్పుడు ట్రేడ్ వర్గాల చూపు 'విష్ణు విన్యాసం' వీకెండ్ పెర్ఫార్మెన్స్‌పై, అలాగే వేసవి సెలవులను టార్గెట్ చేస్తూ మార్చి-ఏప్రిల్‌లో రాబోయే భారీ లైనప్‌పైనే ఉంది. సమ్మర్ సీజన్ టాలీవుడ్‌కు ఊపిరి పోస్తుందా? అన్నది చూడాలి.


# శ్రీనిధి శెట్టి బ్యూటిఫుల్ ఫొటోస్

భారతదేశానికి చెందిన సినిమా నటి. ఆమె మొదట మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టి 2015లో మిస్ కర్ణాటక, మిస్ బ్యూటీఫుల్ స్మైల్, 2016లో మిస్ సుప్రనేషనల్ ఇండియా టైటిల్స్‌ను గెలుచుకొని ...అందం, అభినయం ఉన్నా అదృష్టం కలిసి రాని హీరోయిన్లలో కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి ఒకరు. నాని తో కలిసి హిట్ 3, సిద్దూ జొన్నలగడ్డ తో తెలుసు కదా వంటి లు చేసినప్పటికీ ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు రావడం లేదు.కేజీఎఫ్, కేజీఎఫ్ 2 లతో పాన్ ఇండియా ఫేమస్ అయిపోయింది కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి. ఇందులో ఆమె అందం, అభినయానికి కుర్రకారు ఫిదా అయిపోయారు.అయితే వీటి తర్వాత శ్రీనిధి నటించిన కోబ్రా పెద్దగా ఆడలేదు. విక్రమ్ హీరోగా తెరకెక్కిన ఈ జస్ట్ యావరేజ్ రిజల్ట్ తో సరిపెట్టుకుంది.అయితే న్యాచురల్ స్టార్ నానితో కలిసి శ్రీనిధి శెట్టి నటించిన హిట్ 3 బ్లాక్ బస్టర్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది.దీని తర్యాత స్టార్ బాయ్ సిద్దూ జొన్నలగడ్డతో కలిసి తెలుసు కదా అనే లో హీరోయిన్ గా నటించింది శ్రీనిధి శెట్టి.అయితే ఈ కేవలం యావరేజ్ గా మాత్రమే ఆడింది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ విక్టరీ వెంకటేష్ నటిస్తోన్న ఆదర్శ కుటుంబం అనే లో హీరోయిన్ గా నటిస్తోంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ ను తెరకెక్కిస్తున్నాడు.సోషల్ మీడియాలో యాక్టివ్ ఉండే శ్రీనిధి శెట్టి లేటెస్ట్ గా కొన్ని బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇందులో చీర కట్టుతో మేకప్ లేకుండా సింపుల్ లుక్‌తో కట్టి పడేసింది అందాల తార.



# పవర్‌ఫుల్ పాత్రలో వివేక్ ఒబెరాయ్

ప్రభాస్, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో రూపొందుతున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రతో వివేక్ ఒబెరాయ్ కనిపించబోతున్నట్లు మేకర్స్ తెలిపారు.ఈ నేపథ్యంలో విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌లో ఒబెరాయ్ కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో, ఇంటెన్స్‌గా కనిపిస్తూ హై-స్టేక్స్ యూనివర్స్‌లో తన పాత్ర ఎంత ప్రభావవంతంగా ఉండబోతుందో చూపించారు. విభిన్న పాత్రలతో తనదైన ముద్ర వేసుకున్న ఆయన రాకతో కథలో కొత్త డైనమిక్ చేరింది.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో ఐశ్వర్య దేశాయ్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఆమె పాత్ర కథలో చాలా కీలకంగా ఉండనుంది. 'యానిమల్' సంచలన విజయం తర్వాత నిర్మాత భూషణ్ కుమార్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మరోసారి బోల్డ్ క్రియేటివ్ విజన్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.ప్రభాస్‌కు జోడిగా తృప్తి డిమ్రి కనిపించనున్నారు. భారీ స్థాయిలో, అద్భుతమైన ఎమోషన్స్‌తో ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ ఇంటెన్స్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. 8 భాషల్లో విడుదల కానున్న



ఈ పాన్-వరల్డ్ ఎంటర్‌టైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. గుల్షన్ కుమార్ సమర్పణలో, టి-సిరీస్ ఫిలిమ్స్, భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# సందీప్‌తో మిరాయ్ బ్యూటీ!

'అశోకవనంలో అర్జున కల్యాణం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన రితికా నాయక్.. హాయ్ నాన్న మూవీలో క్లైమాక్స్‌లో ఎంట్రీ ఇచ్చి ఆకట్టుకుంది.ఇక ఆ తర్వాత మిరాయ్‌తో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది. అందం, అభినయంతో కుర్రాళ్లను సైతం ఆకట్టుకుని బిగ్ సక్సెస్ అందుకుంది. ప్రజెంట్ ఈ అమ్మడు వరుస ఆఫర్లు అందుకుంటుంది. ప్రస్తుతం డ్యూయెట్, కొరియన్ కనకరాజు మూవీస్‌లో నటిస్తున్నారు. ఇప్పుడు మరో ఆఫర్ అందుకుంది రితికా. టాలీవుడ్, కోలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. ఈ ఏడాది పొలిటికల్ యాక్షన్ డ్రామా 'పవర్ పేట'తో రాబోతున్నాడు. ఈ మూవీలో సందీప్ సరసన 'మిరాయ్' బ్యూటీ రితికా నాయక్ హీరోయిన్‌గా ఫిక్స్ చేసినట్లు టాక్. దీనికి రౌడీ ఫెలో, చల్ మోహన్‌రంగ్ మూవీస్ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా... 70 ఎంఎం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ రావాల్సి ఉంది.





# ఈ విజయం గర్వంగా ఉంది

యష్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన 'మర్దానీ 3' బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. మర్దానీ ఫ్రాంచైజీలో భాగంగా వచ్చిన ఈ మూడో పార్ట్ భారీ కలెక్షన్లను నమోదు చేసింది.మర్దానీ 3 ఇప్పటికే మర్దానీ ఫ్రాంచైజీలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇది ఇండియన్ బాక్సాఫీస్ వద్ద 50 కోట్లు, ప్రపంచవ్యాప్తంగా 75 కోట్లు క్రాస్ చేసి ఓ మైలు రాయిగా రాణి ముఖర్జీ కెరీర్‌లో నిలిచిపోయింది. ఈ మేరకు రాణి ముఖర్జీ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ .. "మర్దానీ 3'ని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు థాంక్స్. నేను వారికి ఎప్పుడూ కృతజ్ఞురాలిని. 'ఆల్ఫా మేల్' పాత్రలతో తీసిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్న ఈ సమయంలో 'మర్దానీ 3' ఇలాంటి విజయాన్ని సాధించడం గర్వంగా ఉంది. ఇలాంటి సమయంలో ఈ విజయం ఇంకా ఫీమేల్ సెంట్రిక్ సినిమాలకు ఆదరణ ఉందనే శక్తివంతమైన విషయాన్ని రుజువు చేస్తుంది. చిత్ర పరిశ్రమ ఈ విషయాన్ని గమనించిందని, అందుకే ఇలాంటి మరిన్ని ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు వస్తాయని నేను ఆశిస్తున్నాను' అన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,